అక్షర విజేత

రిపోర్టర్స్ కావలెను

బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

జిల్లాల అనుబంధం



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

అక్షర విజేత

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

**కావలెను**

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

**సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.**

సంప్రదించుటకు : 7702866885, 9059324231



•సంపుటి : 4 •సంచిక : 231 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ బుధవారం 18 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-


# రేవంత్ వర్సెస్ కేటీఆర్

## తెలంగాణలో స్టేటస్ పాలిటిక్స్



**అక్షర విజేత తెలంగాణ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లుగానే సచివాలయం ముందు రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దానిని నిన్న ఘనంగా ఆవిష్కరించారు కూడా. ఈ విగ్రహం ఏర్పాటుతో రాష్ట్ర రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. ముఖ్యంగా రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల వరకూ దారితీసింది. రాజీవ్ గాంధీ విగ్రహంతో బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రిపై ఇష్టారీతిన విమర్శలు చేస్తున్నారు. అయితే.. వారిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంకా ముందు వరుసలో ఉన్నారు. సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటును ఆయన ముందు నుంచీ వ్యతిరేకిస్తూ వస్తున్నారు. అదే స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రికి సవాళ్లు విసురుతూ వచ్చారు. విగ్రహం ఏర్పాటు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య చాలా సందర్భాల్లోనూ మాటలయుద్ధం కొనసాగింది. సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తే ఊరుకునేది లేదని, దానిని తాము అధికారంలోకి వచ్చాక తొలగిస్తామని కేటీఆర్ సవాల్ చేశారు రాజీవ్ విగ్రహం ప్లేసులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటూ డిమాండ్ చేశారు. దానికి రేవంత్ రెడ్డి బదులిస్తై.. టచ్ చేసి చూడండి అంటూ ఘాటు రిప్లై ఇచ్చారు. తెలంగాణ తల్లి విగ్రహం మీరు అధికారంలో ఉన్న పదేళ్లలో ఎందుకు గుర్తుకు రాలేదంటూ ప్రశ్నించారు. ఎట్టకేలకు నిన్న విగ్రహాన్ని ప్రారంభించడంతో ఆ వివాదం మరింత రాజుకుంది. విగ్రహం ఏర్పాటైన సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సచివాలయం త్రిమూర్తుల సంగమం అంటూ ప్రస్తావించారు. అంబేద్కర్ సచివాలయం ముందు పవిత్ర త్రిమూర్తులు, అమరజ్యోతి నడుమ తెలంగాణ తల్లి విగ్రహం నిలువెత్తు నిదర్శనమని చెప్పుకొచ్చారు. కానీ.. రేవంత్ రెడ్డి మాత్రం సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి తెలంగాణ మొత్తాన్ని కించపరిచారని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని విమర్శించారు. బీఆర్ఎస్ తప్పకుండా మళ్లీ అధికారంలోకి వస్తుందని.. తాము అధికారం చేపట్టాక ఆ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్‌కు లేదంటే జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి ఇంటికి పంపిస్తామని చెప్పారు. దీనికి రేవంత్ రెడ్డి సైతం కౌంటర్ ఇచ్చారు. భారతదేశంలో ఐటీ విప్లవం రాజీవ్ గాంధీ వల్లనే ప్రారంభమైందని, రాజీవ్ గాంధీ వల్లనే కేటీఆర్ ఐటీ మంత్రి అయిండని పేర్కొన్నారు. ఇప్పుడు ఆయన వల్లనే ట్విట్టర్ వాడుతున్నాడని.. అదే లేకుంటే గుంటూరు లేదా సిద్దిపేట రోడ్ల మీద ఇడ్లీ, వడలు అమ్ముతూ ఉండేవాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. మొత్తంగా రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు మరోసారి రేవంత్, కేటీఆర్ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లకు దారితీసిందనే చెప్పాలి. ఒకరిపై మరొకరు పైచేయి సాధించేందుకు స్టేటస్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారనే టాక్ నడుస్తోంది.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత అదిలాబాద్ టౌన్:** అదిలాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వై ప్రవీణ్ కుమార్ జాతీయ పతాక జెండాను ఆవిష్కరించారు. భారత మాత, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాలతో ఈ సందర్బంగా కృషి విజ్ఞాన్ కేంద్ర పోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ వై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిజాం కబంధ హస్తాల నుండి హైదరాబాదు సంస్థానం విముక్తి పొందిన రోజును తెలంగాణ విమోచన విలీన దినంగా పాటిస్తారని అన్నారు. భారత దేశ నడిబొడ్డున క్యాన్సర్ కణితిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హెూంమంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నారని అందుకు గాను 1948 సెప్టెంబర్ 13 నుంచి 17 వరకు పోలీస్ చర్య ద్వారా హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందని అన్నారు హైదరాబాదు రాష్ట్రానికి నిజమైన స్వాతంత్రం సెప్టెంబర్ 17 తారీకు అని తెలిపారు. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారని తెలిపారు. ఆ తర్వాత సెప్టెంబరు 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారని ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. ఈ విధంగా హైదరాబాదు రాష్ట్రం ఏర్పడింది. అందుకే సెప్టెంబరు 17 ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారని తెలంగాణ విమోచన దినోత్సవ విశిష్టత మరియు తెలియచేస్తు సర్దార్ వల్లభాయ్ పటేల్ మరియు భరత మాత చిత్రపటాలకు పూజ చేసి జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు డాక్టర్. రాజశేఖర్ , డాక్టర్ మోహన్దాస్, డాక్టర్ శివ చరణ్ , డాక్టర్ సునీల్, డాక్టర్ పోషాద్రి, సిబ్బంది ప్రకాష్ , బేరా నవీన్, సుధీర్ ,సానియా, దిలీప్ ,మల్లేష్, రాము, మసూద్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



**అక్షర విజేత ఖమ్మం:-** సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం వేడుకల సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో మన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులకు ఉప ముఖ్యమంత్రి నివాళులు అర్పించారు. తదనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్ ను కలెక్టర్ సిపితో కలిసి సందర్శించారు.

## జాతీయ జెండాలను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు




**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని ధోన్ పాల్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, గ్రామ అభివృద్ధి కమిటీ కార్యాలయం ముందు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, పలు యువజన సంఘాల కార్యాలయాల వద్ద జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గిర్మాజి గోపి, మాజీ ఎంపీపీ లడ్డు గంగాధర్, సీనియర్ నాయకులు వై. శ్రీ. పాలెంలో కాంగ్రెస్ నాయకులు బ్రహ్మయ్య, ప్రవీణ్, తిమ్మాపూర్ లో కాంగ్రెస్ నాయకులు మారోడిసురేష్, సుంకెట్లో కాంగ్రెస్ నాయకులు తీగల సంతోష్, సుధీర్ నాయక్, ఆయా గ్రామాలలో ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాపాలన పురస్కరించుకొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మొక్కలను నాటారు.

# జిల్లా ఎస్పీకి పితృవియోగం



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, తండ్రి రావుల నిరంజనాచారి వయసు 84 సం. మంగళవారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు మృతి చెందారు రావుల కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది.రావుల నిరంజ నాచారి 1941 లో జన్మించి 17 వ సంవత్సరాల వయసులో సహకార శాఖలో ఉద్యోగం పొందారు. జగిత్యాల, ఆదిలాబాద్, మంచిర్యాల్ ప్రాంతాలలో డిప్యూటీ రిజిస్ట్రార్ గా మరియు డిఆర్డిఏలో పరిపాలనాధికారిగా 41 సంవత్సరాలు సేవలందించి రిటైర్ అయ్యారు. 11సార్లు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు అందుకొన్నారు. కీర్తిశేషులు రావుల నిరంజనాచారి కి ముగ్గురు సంతానం మొదటగా రావుల శశిధర్ జాయింట్ కమిషనర్ కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ , రెండవ సంతానం మంజుల, మూడవ సంతానము రావుల గిరిధర్ ఐపీఎస్ . సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ వనపర్తి రావుల నిరంజనచారి అద్వైత సిద్ధాంతకర్త.వారి మృతి పట్ల వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ వనపర్తి డిఎస్పి జె వెంకటేశ్వరరావు మరియు వనపర్తి పోలీసు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు

# వికారాబాద్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**-ఎంతోమంది త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం**

**-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** ఎంతో మంది త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతీయ జెండా ఆవిష్కరణ గావించారు. తెలంగాణ గీతాలాపన అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... స్వేచ్ఛ, స్వాతంత్రం మన సొంతం కావడానికి ఎంతోమంది ఈ గడ్డమీద అసమాన త్యాగాలు చేశారన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర సంబరాలు జరుపుకుంటుంటే, హైదరాబాద్ ప్రజలు మాత్రం స్వేచ్ఛా స్వాతంత్రానికి పోరాడుతూనే ఉన్నారని ఆయన తెలిపారు. నిజాం నిర్బంధానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చైతన్యవంతులై సాయుధ రైతాంగ పోరాటం చేసి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయ హస్తం హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ హామీల అమలుకు గ్రామాల్లో , వార్డుల్లో సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారుల నుండి 2 లక్షల 84 వేల లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి వివిధ పథకాలకు అర్హులైన వారిని గుర్తించడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటికే 1 కోటి 79 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పొందారని, దీని వల్ల మహిళలకు 65 కోట్ల రూపాయల ఆదా అయ్యారని తెలిపారు. అదే విధంగా 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ను అందించే దిశగా ఇప్పటికీ 1 లక్షా 20 లబ్ధిదారులను గుర్తించి 1 కోటి 73 లక్షల రూపాయల గ్యాస్ సబ్సిడీ అందించడం జరిగిందని ఆయన తెలిపారు. గృహ జ్యోతి పథకం ద్వారా సున్నా బిల్లు వచ్చిన లబ్ధిదారులకు ఆగస్టు వరకు 1 లక్షా 26 వేల వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరిగిందని, విద్యుత్తు అందించిన డిస్కంలకు 12 కోట్ల 53 లక్షల రూపాయలను ప్రభుత్వం చెల్లించిందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీల మేరకు 2 లక్షల రుణ మాఫీ మేరకు 1 లక్షా 9 వేల మంది రైతులకు 905 కోట్ల రూపాయల రుణ మాఫీ చేయడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా 3,200 మంది చికిత్సలు చేయడం జరిగిందని దీనికి ప్రభుత్వం 4 కోట్ల 60 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో భాగంగా 1062 పాఠశాలలకుగాను 924 పాఠశాలల్లో పనులు ప్రారంభించి 792 పాఠశాలల్లో అన్ని రకాల పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మిగతా పాఠశాల పనులు పురోగతిలో ఉన్నాయి. వీటికి 17 కోట్ల 23 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో 337 ఇళ్ళు దెబ్బతినగా ఒక్కో ఇంటికి 16,500 చొప్పున మొత్తం 55 లక్షల 60 వేల రూపాయలను తక్షణ సహాయం కింద అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు అందరి సహకారం కావాలని ఆయన ఆకాంక్షించారు.కలెక్టరేట్ లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా సంఘం లక్ష్మి భాయ్ , కొత్తగడి సాంఘిక సంక్షేమ, సంగం లక్ష్మీబాయి, మైనార్టీ గురుకుల పాఠశాల, బండి వెనుకచర్ల గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థినిలకు సభాపతి చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. అదేవిధంగా జిల్లాలోని 278 మహిళా స్త్రీనిధి కింద సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 26 కోట్ల 76 లక్షల రూపాయలను, ప్రధానమంత్రి స్వానిధి కింద బ్యాంకు లింకేజీ కింద 15 కోట్ల రూపాయల చెక్కులను సభాపతి అందజేశారు.

తెలంగాణ ప్రజాపాల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, పరిగి , తాండూర్, చేవెళ్ల శాసనసభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు మీదనే చెత్త మరిపెడ మున్సిపాలిటీ పనితీరు....?



**- కంపు కొడుతున్న దుర్వాసన**

**- బాత్రూంలు టాయిలెట్స్ ఉన్న రోడ్డు మీదనే....**

**- ఈ రోడ్డు గుండ ప్రయాణం చేయాలంటే కష్టమే...**

**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మున్సిపాలిటీలో గుండెపుడి కి వెళ్లే రోడ్డుమీదనే చెత్త కుప్పలు కుప్పలుగా వేస్తున్నారు ప్రయాణికులు వెళ్లాలంటే ముక్కు మూసుకొని పోవాల్సి వస్తుంది. పేరుకే మున్సిపాలిటీ అంతా చెత్త చదరం రోడ్డుమీదనే వేయడం మున్సిపాలిటీ బండ్ల తో తెచ్చిన చెత్త కూడా రోడ్డు పక్కనే వేస్తున్నారు. గుండెపుడి ,మంగళమండ తండా ,కాకరవాయి , ప్రజలు ఈ రోడ్డు గుండ ప్రయాణం చేయాలంటే రాలేకపోతున్నారు. మరొకపక్క ఎస్సారెస్పీ కాలువ రోడ్డు ఉండడంతో గుంతలుగా ఉన్న అదే రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్నారు. రాత్రి వేళలో వెళ్లాలంటే బైకులు పల్టీలు కోరుతున్నాయి రాత్రి వేళలో వెళ్లాలంటే ఈ రోడ్డు మార్గం ద్వారానే వెళ్లాల్సి వస్తుంది. రోడ్డు మీద చెత్త చెదారం ఉండడంతో కోతులు పందులు వాటిని చిందర వందరగా చేయడం వల్ల గాలికి కొట్టుకు వెళ్లి రహదారి అశుభ్రంగా మారింది. మరిపెడ మున్సిపాలిటీ ప్రజలు లెట్ రూమ్, బాత్రూములు ఉన్న వినియోగించుకోకుండా రోడ్లమీదనే కూర్చుంటున్నారు. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వ్యవసాయ పనుల మీద అటుగా వెళ్లే వారికి కూడా చాలా ఇబ్బందిగా మారింది వ్యర్థ పదార్థాలు వేయడంతో దుర్వాసనతో కంపు కొడుతుంది. ఈ రోడ్డు మీద చెత్త పడేసేన వారిని గుర్తించి జరిమానాలు విధించాలని ప్రయాణికులు అంటున్నారు. మున్సిపాలిటీ కమిషనర్ వెంటనే స్పందించి చెత్తను తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మృతురాలి అంత్యక్రియలకు ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన మాల సమ్మమ్మ (75) అనారోగ్యంతో బాధపడుతు సోమవారం రాత్రి మృతి చెందింది. గ్రామస్తుల ద్వారా అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి మృతురాలి అంత్యక్రియల 5 వేల రూపాయలు పంపించారు. స్థానిక నాయకులు గ్రామంలో ని మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్రహం, రమేశ్, పెంటయ్య, అంతయ్య, బల్ రాజ్, కిష్టయ్య, అమృతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



**అక్షర విజేత సిద్దిపేట** సెప్టెంబర్ 17తారీకు న ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు నేడు సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాలలు వేసి జాతీయ పతాక ఆవిష్కరణ చేయటం జరిగింది. కార్యక్రమంలో కమిషనర్ అశ్రిత్ కుమార్, కౌన్సిల్ మరియు కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# సిద్దిపేట అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**అక్షర విజేత సిద్దిపేట** సెప్టెంబర్ 17 న ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు మంగళవారం రోజు సిద్దిపేట అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో వైస్ చైర్మెన్ అశ్రిత్ కుమార్ మున్సిపల్ కమిషనర్ తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాలలు వేసి జాతీయ పతాక ఆవిష్కరణ చేయటం జరిగింది. కార్యక్రమంలో వందనం సిపిఓ,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా విమోచన దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత నారాయణపేట** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలు ధన్వాడ పట్టణంలోని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మకాం సురేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య గోవర్ధన్ మల్లయ్య విష్ణు సుదర్శన్ రాఘవేందర్ పాల్గొనడం జరిగింది



# జర్నలిస్ట్స్ హౌసింగ్ అండ్ హౌస్ సైట్స్ కమిటీ మెంబర్ గా అన్వర్ హుస్సేన్



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల కార్యవర్గ సమావేశం సోమవారం హైదరాబాద్ లోని బషీర్‌బాగ్ యూనియన్ కార్యాలయంలో జరిగింది. సమావేశాని కి రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్‌రెడ్డి, దేవులపల్లి అమర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ, రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశంలో వివిధ రాష్ట్ర స్థాయి అనుబంధ కమిటీలను కార్యవర్గం ఆమోదించింది. సంగారెడ్డి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ అన్వర్ హుస్సేన్ జర్నలిస్టుల హౌసింగ్ మరియు హౌస్ సైట్స్ రాష్ట్ర స్థాయి కమిటీలో సభ్యుడిగా నామినేట్ చేస్తూ కార్యవర్గం ఆమోదం తెలిపింది రాష్ట్ర కమిటీ సభ్యులు గా ఎన్నికైన అన్వర్ హుస్సేన్‌ను, రాష్ట్ర ఉపాధ్యక్షులు, MAK ఫైసల్, జిల్లా అధ్యక్షులు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణులు అభినందించారు.

# నాల్గవసారి లంబోదరుని లడ్డు దక్కించుకున్న అత్తుఇమామ్



**అక్షర విజేత సిద్దిపేట** తొమ్మిదో వార్డులో పోటాపోటీగా సాగిన లడ్డు వేలం పాట మరో 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ వినాయకుడు ఆశీర్వదించాలి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ సిద్ధిపేట గణపతి నవరాత్రుల్లో సిద్దిపేట పట్టణంలోని తొమ్మిదో వార్డులో పోటా పోటీగా సాగిన వినాయకుడి లడ్డు వేలం పాటలో కుల మతాలకు అతీతంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ హాజరై నాల్గవ సారి లడ్డూను దక్కించుకున్నారు. సిద్ధిపేట పట్టణంలోని తొమ్మిదవ వార్డులో బాల గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మడపం వద్ద నిర్వాహకులు లడ్డు వేలం పాటను నిర్వహించారు.

లడ్డు వేలం పాటకు వార్డులోని బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు హాజరుకాగా కాంగ్రెస్ పార్టీ నుంచి అత్తుఇమామ్ వేలం పాటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అత్తుఇమామ్ మాట్లాడుతూ మొదటిసారిగా 9వ వార్డులో నిర్వహించిన వేలంపాటలో పాల్గొని 5 వేల రూపాయలకు వినాయకుని లడ్డు దక్కించుకొని వాటిలోని ప్రజలకు ప్రసాదంగా పంపిణీ చేశామని అన్నారు.

రెండవసారి కూడా 7000 రూపాయలకు లడ్డు దక్కించుకున్నానని మూడోసారి 9000 రూపాయలకు లడ్డు దక్కించుకొన్నానని ఈ సంవత్సరం నాలుగోసారి 11316 రూపాయలకు దక్కించుకున్నట్లు వార్డు ప్రజలకు ప్రసాదంగా అందించనున్నట్లు తెలిపారు. సిద్దిపేటలో కులమతాలకతీతంగా ప్రజలు ఉంటారని 9వ వార్డులో మాత్రం కులమతాలకు. ప్రత్యేకగా నిలుస్తుందని అన్నారు. వార్డులోని ప్రజలు స్నేహ పూరిత వాతావరణంలో ఉంటారని వార్డులో ఇలాంటి వినాయకుడి మండపాలు మరిన్ని ఏర్పాటు చేసేందుకు తనువంతుగా కృషి చేస్తానని అన్నారు.

పోటాపోటీగా సాగిన ఈ వేలం పాటలో బీఆర్ఎస్ నాయకులు తోక ముడిచారని అన్నారు. మరో 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండేలా లంబోధరుడు ఆశీర్వదించాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదరి మధు. పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గాయాసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**అక్షర విజేత మందమర్రి**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మందమర్రి మండలంలోని చిర్రకుంట గ్రామంలో నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పరిశుద్ధకారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జి సంజీవరావు మాట్లాడుతూ 10 గ్రామపంచాయతీకి చెందిన పరిశుద్ధ కార్మికులకు నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రవి సాగర్ ఆధ్వర్యంలో నిత్య అవసర సరుకులు పంపించడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. మీకు ఎప్పుడు ఎలాంటి అత్య అవసరం ఉన్నవారు తనను సంప్రదించాలని కోరారు. అలాగే పార్టీ సభ్యత్వం తీసుకొని పార్టీని బలోపితం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ,దీక్షితులు, అక్కల రమేష్, మండల ఇంచార్జ్ దేవరేని సంజీవరావు, రవి సాగర్ ,సుంకర రాజేందర్, పెంచికల రంజిత్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యత




**అక్షర విజేత సిద్దిపేట** స్వచ్ఛత హీ సేవ లో భాగంగా మంగళవారం రోజు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కమిషనర్ అశ్రిత్ కుమార్ డిగ్రీ కళాశాల సిబ్బంది,విద్యార్థులతో,మున్సిపల్ సిబ్బందితో నడుస్తూ చెత్త తొలగించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొదటగా స్వచ్ఛ ప్రతిజ్ఞ చెపించటం జరిగింది. అనంతరం కళాశాల ఆవరణలో ఉన్నటువంటి చెత్తను తొలగించారు. కళాశాల ఆవరణలో మొక్కను నాటడం జరిగింది. పట్టణ ప్రజలు సైతం చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేయకూడదన్న సందేశాన్ని తెలుపుతూ అందరూ ఒకరి చేయి ఒకరు పట్టుకొని మానవహారంగా నిలబడి చెత్తను బయట వేయకూడదని పలు నినాదాలను చేయటం జరిగింది. అనంతరం కళాశాలలోని . ఫిష్ హేచరీ యూనిట్, స్పిరులినా కల్చర్, ఆక్వా హబ్, ఎర్త్ సెంటర్ లను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రేరణ డిఈ, ఎఈ,కళాశాల ప్రిన్సిపల్ & సిబ్బంది,సానిటరీ ఇన్స్పెక్టర్ లు, విద్యార్థులు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, ఐటిసి & బాసిల్ ఫౌండేషన్ వారు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ అద్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం



**అక్షర విజేత సిద్దిపేట** విమోచన దినోత్సవాణ్ణి ప్రజాపాలన దినోత్సవం అనటం సిగ్గుమాలిన చర్య. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేటశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వీర సావర్కర్ చౌరస్తా వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కన్వీనర్ వివేక్ మాట్లాడుతూ "భారత దేశం మొత్తానికి ఆగస్ట్ 15..1947న స్వేచ్ఛ లభించింది కానీ తెలంగాణ మొత్తం ఇంకా నిజాం పరిపాలనలోనే ఉంది.

దేశ ప్రజలంతా స్వేచ్ఛా వాయువులు పిలుస్తున్నా కానీ తెలంగాణలో ఇంకా బానిస సంకెళ్లకు బందిలో ఉన్నారు. నిజాం పరిపాలన బ్రిటిష్ పరిపాలన కన్నా ఘోరంగా ఉండేది. ఇది ఎలాంటి పోరాటం అంటే రెండు వందల సంవత్సరాల దోపిడి, అణిచివేతకు నలభై ఏడు సంవత్సరాల తిరుగుబాటు, సాయుధ పోరాటం ఒక దశ వివిధ సంఘాలు, పార్టీలు ,ప్రజాస్వామికవాదులు , రచయితల , ప్రజల సంఘటిత క్రమ-పరిణామ పోరాటమది. నానా అరాచకాలు సృష్టించారు.

హీనమైన బతుకులు వెళ్ళదీస్తున్న జనం గురించి అస్సలు పట్టించుకోకుండా ప్రజల నుండి బలవంతంగా వసూలుచేసుకున్న సొమ్ముతో విలాసాలు, జల్సాలు, భోగభాగ్యాలు చేసుకొనేవారు..ఇలా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో పేరుతో సైనిక బలగాలను తెలంగాణ నలుదిక్కుల నుండి మొదట నల్గొండ జిల్లాలో ప్రారంభమై శరవేగంగా నైజాం సంస్థానాన్ని భూస్థాపితం చేసే దిశగా తెలంగాణ అంతటా విస్తరించింది.

ఆర్మీతో పాటు ప్రజల తోడ్పాటు నిజాం సర్కార్ ను తరిమి కొట్టింది. దాదాపు 109 గంటలు సెప్టెంబర్13 నుంచి సెప్టెంబర్ 17 వరకు పోరాటం జరిగింది. సెప్టెంబర్ 17న 1948లో తెలంగాణ కు విమోచనం లభించింది. ఈ కార్యక్రమంలో నగర సంఘటన కార్యదర్శి జగదీష్ , నగర సంయుక్త కార్యదర్శి అనీష్, వినయ్, అభి, సాయి, నాఫీజ్, కార్తీక్, షోయబ్,అనిల్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### -ఉమెన్ డెవలప్ ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్




**అక్షర విజేత మరిపెడ:-** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉమెన్ డెవలప్ ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్ అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని బాల వికాస కార్యాలయంలో మరిపెడ మహిళ వికాస సంఘం వార్షిక మహసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మహిళలు గ్రూపు లీడర్ లాగా ఉంటూ, వారు అనేక రంగాలలో ముందజడంలో ఉండాలని, నాయకత్వం మంచి నాయకుడిని చేసే లక్షణాల సముదాయం కాబట్ట మహిళలు అన్నీ రంగాలలో రాణిస్తూ ముందుకు కొనసాగాలన్నారు. అనాధ పిల్లలు మరియు ఆనాథ వృద్ధుల గురించి సంవత్సరం ఆడిట్స్ రిపోర్ట్స్ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమేన్ కో ఆర్డనేటర్లు గోపు జ్యోతి. సుజాత, అమూల్య, మండలం కో ఆర్డినేటర్ గంధశిరి ఉపేంద్ర సహా కో అర్డినేటర్స్ జుజ్జురి ఉపేంద్ర, దోనెకెన ఉపేంద్ర పాల్గొన్నారు.

# స్ఫుటం కప్స్ వివరాలు నమోదు

### -టి బి నోడల్ పర్సన్ జయప్రకాష్



**అక్షర విజేత రాజోలి:** రాజోలి మండల కేంద్రము లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలు తెచ్చిన (స్పుటం కప్స్ ) గళ్ళ డబ్బాలు ను ప్రతి రోజూ (ఆర్ ఎన్ టి సి పి) రిజిష్టర్ లో నమోదు చేస్తామని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ అధికారి జయప్రకాశ్ తెలిపారు. ఏ ఎన్ ఎం లకు, ఆశా కార్యకర్తలకు కేటాయించిన దినం లలో ప్రతి సబ్ సెంటర్ నుండి గళ్ళ డబ్బాలను తీసుకొని రావాలి అని ఆయన అన్నారు, వారం రోజులుగా దగ్గు, జ్వరము,ఆయాసము, బరువు తగ్గడ%శీ%, ఆకలి మందగించటం తదితర లక్షణాలు ఉన్న టిబి లక్షణాలు ఉన్న అనుమానితులను గుర్తించి వారికి మాత్రమే గళ్ళ పరీక్ష లను చేయించాలని ఆయన చెప్పారు. ఆశా కార్యకర్తలు తెచ్చిన గళ్ళ డబ్బాలను రిజిష్టర్ లో నమోదు చేసి వాటిని టి హబ్ వాహనం లో జిల్లా కేంద్రము నకు తరలించడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా కేంద్రము లో ల్యాబ్ టెక్నీషియన్ పరీక్షలు నిర్వహించిన తరువాత ఒకవేళ గళ్ళ పరీక్ష లో టిబి నిర్ధారణ అయితే వారికి టిబి మందులు 6 నెలల వరకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు, అందుకుగాను టిబి రోగి యొక్క ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు జిరాక్స్ కాపీ ఇవ్వాలని ఆయన అన్నారు. టిబి వచ్చినంత మాత్రాన భయపడవలసిన అవసరం లేదని టిబి మందులు క్రమం తప్పకుండా వాడితే సరిపోతుందని, మందులతో పాటు పౌష్టిక ఆహారం తీసుకుంటే త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉంటారని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ తెలియజేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**అక్షర విజేత పటాన్చెరు** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నారని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు వాటి అమలుకు ప్రణాళిక అబద్ధం గా కృషి చేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవితాల్లో ఆర్థిక అభ్యున్నతి చేస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే నెలలో నూతన రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. చెరువులు కుంటలు ప్రభుత్వ భూముల సంరక్షణ కోసమే ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దేవజ, ఎమ్మార్వో రంగారావు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన మహాత్మ చైతన్య వేదిక



**అక్షర విజేత వెంకటాపురం:** వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన ఎర్రం రాంబాబుకు ఆయన అనారోగ్యం ఉండడంతో పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు చేయించారు వైద్య పరీక్షలు పరిశీలించిన వైద్యులు ఎర్రం రాంబాబుకు నోటి క్యాన్సర్ వ్యాధి వచ్చిందని అక్కడి డాక్టర్లు నిర్ధారించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఎర్రం రాంబాబుకు మహాత్మ చైతన్య వేదిక సంస్థ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. స్పందించిన మహాత్మ చైతన్య వేదిక అధ్యక్షులు చిడెం రవికుమార్, ఆయన మిత్రబృందం సహకారంతో ఎర్రం రాంబాబుకు 20వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అట్లూరి రఘురాం, బొల్లె సునీల్ బట్ట రాజేష్, కొప్పుల వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి



**అక్షరవిజేత,గాంధారి:** గాంధారి మండల కేంద్రంలో గల బ్రహ్మంగారి గుడిలో విశ్వకర్మ భగవాన్ జయంతి నీ పురస్కరించుకొని మను మాయ బ్రహ్మ సంఘం సభ్యులు అందరు కలిసి జరుపుకోవడం జరిగింది విశ్వకర్మ భగవాన్ కి పూలమాల కొబ్బరికాయలు కొట్టి విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమం లో కమ్మరి సాయిలు వడ్ల వెంకటి కమ్మరి నాగరాజు కమ్మరి స్వామి సంతోష్ సంజీవులు వడ్ల సాయి అందరు సభ్యులు పాల్గొనడం జరిగింది

# తెలంగాణ తల్లి నీ అవమానించిన బి ఆర్ ఎస్ పార్టీ



**అక్షర విజేత సిద్దిపేట** దేశానికి సాంకేతిక పరిజ్ఞానం టెలికామ్యూనికేషన్ అందించిన ఘనత రాజీవ్ గాంధీ ది. మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్. గడిచిన 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలకు పాల్పడి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ.అధికారం లో వున్నప్పుడు అడ్డగోలుగా అప్పులు చేసి ప్రాజెక్టు ల పేరు తో అవినీతి అక్రమాలకు పాల్పడి ఫామ్ హౌస్ లు, దొరలు గడిలు నిర్మించుకొని ఒక నయ నిజం లాగా ప్రవర్తించారు.

తప్ప తెలంగాణ కు ఒరేగబెట్టింది ఏమి లేదన్నారు అంతే కాకుండా దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ యువత దేశ భావితవ్యన్ని నిర్ధాశించాలన్న లక్షం తో 18 ఏండ్ల కే ఓటు హక్కు కల్పించడంతోపాటు , పంచాయితీలే పల్లెలకు పట్టుకొమ్మాలని విశ్వశించి వాటికీ నేరుగా నిధులు చేర్చాలన్నా సంకల్పం తో 73,74 వ రాజ్యాంగ సవరణ చేయడం, చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం,సాంకేతిక విప్లవం తో దేశాన్ని 21 వ శతబ్దం లోకీ నడిపించడం వంటివీ రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన సంస్కారణాలు అని

ఈ కార్యక్రమంలో గుర్తు చేసారు అంతే కాకుండా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఘనత గాంధీ కుటుంబానికే దక్కుతుందన్నారు అలాంటిది రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయం ఎదుట పెడితే తొలగిస్తామని కండ కావురం మాటలు మాట్లాడుతున్న ఈ అవినీతి బి ఆర్ ఎస్ నాయకులు. దమ్ముంటే విగ్రహాన్ని టచ్ చేసి చూడాలని సవాల్ విసిరారు మరియు ప్రత్యేక రాష్టం ఏర్పడి దశబ్ద కాలం దాటుతున్న అధికారం లో వున్నా బి ఆర్ ఎస్ నాయకులు అంతేకాకుండా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయలేకపోయరని ఆవేదన వ్యక్తం చేసారు.

అంతేకాకుండా టిఆర్ఎస్ పేరును బిఆర్ఎస్ గా మార్చుకున్నప్పుడే తెలంగాణ తో వున్నా పేగు బంధం తెగిపోయిందాన్నారు. ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సంధబోయిన పర్శరం యాదవ్, సెక్రటరీ కోరిమి రాజు, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి నాయకులు రాములు,లచ్చయ్య కొలను గణేష్, గుడిమల్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బజ్జూరు చంద్రమౌళి మరణం డీలర్ల సంక్షేమానికి తీరని లోటు

**-రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు**




**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ డీలర్ బజ్జూరు చంద్రమౌళి శ్రద్ధాంజలి కార్యక్రమంలో తెలంగాణ రేషన్ షాప్ డీలర్ల సంక్షేమ సంఘం మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు మరియు భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు పాల్గొని వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని వేడుకుంటూ 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు భతుల రమేష్ బాబు మాట్లాడుతూ చంద్రమౌళి గత 50 సంవత్సరాలుగా రేషన్ డీలర్లల సంక్షేమం కోసం ముందు వరుసలో నిలబడి రాష్ట్రంలో ఏ పిలుపు ఇచ్చిన దానికి కట్టుబడి ఉండి అందరికంటే ముందుగా కార్యక్రమాల్లో పాల్గొని అందర్నీ సమన్వయం పరుచి అందరి యొక్క మనలను పొందిన వ్యక్తి బజ్జూరు చంద్రమౌళి. వారు ఈరోజు లేకపోవడం మా డీలర్ల సంక్షేమానికి తీరని లోటు అని అన్నారు. వారు అనేక కార్యక్రమంలో నేను ఏ పిలుపు ఇచ్చిన ఏ మీటింగ్ అయినా అందరినీ సమన్వయం పరిచి హైదరాబాద్ నడి ఒడ్డుకు గాని వరంగల్ అయితేనేమి ఎక్కడికైనా గానీ డీలర్లు అందర్నీ సమన్వయపరచుకొని మీటింగ్ తీసుకొచ్చి మీటింగును సక్సెస్ఫుల్ చేసిన వ్యక్తిగా ఈరోజు మాకు లేకపోవడం మాకు తీరని లోటు అని ఈ సందర్భంగా తెలిపారు అంతేకాకుండా వారి కుటుంబానికి ఎల్లవేళలా వారికి ఏ కష్టం వచ్చినా మేము ముందుండి వారి యొక్క కష్టాలను తీరుస్తామని అతని యొక్క కుమారున్ని తప్పకుండా మా యొక్క డీలర్ సంక్షేమంలో పాత్రులు కావాలని గౌరవ వేతనం కోసం నేను చేసే పోరాటంలో అందరం సమిష్టిగా పాల్గొని తప్పకుండా గౌరవ వేతనం పొందే విధంగా ప్రభుత్వం దిగివచ్చేలా చేసి మనం తప్పకుండా గౌరవ వేతనం సాధించే విధంగా పోరాటాలు చేసి గౌరవ వేతనాన్ని సాధించుకోవాలని సందర్భంగా పిలుపునిచ్చారు. మనం తప్పకుండా గౌరవ వేతనం సాధిస్తామని ఎవరు కూడా నిరాశ పడకూడదు అంటూ ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతరాజు రమేష్ , రాష్ట్ర కార్యవర్గం ఎదులపురం వెంకటేష్, రాజ సాంబయ్య, జిల్లా అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణ ముగుళ్లపల్లి మండల అన్ని గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

# సత్తార్ సార్ ఇక లేరు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** విద్యా రంగములో దశాబ్ద కాలం పాటు సేవలు అందించిన బాపూజీ ట్యుటోరియల్ వ్యవస్థాపకులు ఎంఏ సత్తార్ సారు మంగళవారం మధ్యాహ్నం కన్నుమూశారు. సూర్యాపేట ప్రాంతంలో 80వ దశకంలో ఆయన తెలియని వారు ఉండరు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చాలా సులభంగా బోధించగలిగే నేర్పరితనం సారు ఎందరో విద్యార్థులకు ఆయన ఆరాధ్యునిగా నిలిచారు. 1978లో సూర్యాపేటలో బాపూజీ ట్యుటోరియల్ ను ఏర్పాటు చేసి,1986 వరకు సూర్యాపేటలో, ఆ తర్వాత 1989 వరకు కోదాడలో ఆయన బాపూజీ ట్యుటోరియల్ పేరుతో విద్యా సేవలు అందజేశారు. లక్షలాదిమంది ఆయన వద్ద విద్యను అందించి వారి ఉన్నత శిఖరాలకు దోహదపడ్డారు. విద్యావేత్త, మేధావి అయిన సత్తార్ సార్ ఎందరకో అందించిన విద్యా ఫలాలు వారు జీవితంలో స్థిరపడటమే కాకుండా సమాజంలో మంచి వ్యక్తులుగా, నిజాయితీగల మనుషులుగా జీవించడంలో సత్తార్ సార్ చేసిన కృషి అమోఘం, శ్లాఘనీయం, అజరామరం. ఆయన తన సంస్థకు పెట్టుకున్న పేరు బాపూజీ. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ఆయన తన సంస్థను నిర్వహించాలని భావించారు. ఆయన పాఠశాల ముందు కామెడీ టూ లెర్న్

గుడ్ టూ ఏఅర్న్ “ అని వ్యాఖ్యానం ఉండేది. విద్యార్థుల పట్ల ఎంత కఠినంగా ఉండేవారో మామూలు సమయంలో అంతా ఉదారంగా ఉండేవారు. ఆ విద్యావేత్త మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కన్నుమూశారు. అంతిమ సంస్కారం మునగాల మండలం నరసింహుల గూడెం గ్రామంలో బుధవారం మధ్యాహ్నం జరగనుంది .తప్పనిసరిగా ఆయన శిష్యులు, విద్యారంగ అభిమానులు హాజరు కావలసిందిగా సత్తార్ సార్ శిష్యులు అభిమానులు కోరుతున్నారు.

# ముప్పయివేల ఐదువందల రూపాయలకు గణపతి లడ్డు దక్కించుకున్న బీజేవైఎం అధ్యక్షులు ఏడూరి నగేష్..



**అక్షర విజేత ,కంగ్టి:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రమైన హనుమాన్ గణేష్ లడ్డు వేలం పాటలో పాల్గొన్న కమిటీ మండల బిజెపి అధ్యక్షులు ఏడూరి నగేష్ మహిమగల వినాయకుడి లడ్డును తీసుకోవడం సంతోషం ఉంది అన్నారు పూజిస్తూ అష్టవాచార్యులు కలిగి క్షేమంగా ఉంటారని పేర్కొన్నారు హిందూ సమాజంలో హిందూ ధర్మానికి ఎల్లవేళలా కృషి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో పెద్దలలోనే లొండ నర్సింలు దత్తు పవన్ నరసింహులు కృష్ణ భారతీయ బదాస్ బసప్ప గుండప్ప అశోక్ సిద్దు కృష్ణ రవి పాల్గొన్నారు..

# పెద్ద శంకరంపేట్ ప్రియాంక కాలనీలో ఘనంగా వినాయక నిమజ్జనం





**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలోని ప్రియాంక కాలనీలో చిన్నపిల్లలు ఏర్పాటు చేసిన గణపతి నిమర్జనం అంగరంగ వైభవంగా జరిగాయి చిన్నపిల్లలు ఏర్పాటు చేసిన గణేశుని నవరాత్రి ఉత్సవాల్లో పిల్లలందరూ తొమ్మిది రోజులు కంకణ బద్ధులై ఒక్క పూట భోజనం చేస్తూ కఠిన దీక్ష చేశారు పిల్లల దీక్షలు చూసి తల్లిదండ్రులు కూడా వాళ్ళ దీక్షను చూసి వాళ్లకు సాయ సాకారాలు అందిస్తూ వాళ్ళ దీక్షను ముందుకు తీసుకెళ్లారు తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి పిల్లలు మాకు దొరకడం వలన ఎంతో ఘనంగా మా హిందూ పండుగలని ఘనంగా జరుపుకోవడానికి వీలవుతుందని ఇలాంటి పిల్లలు దొరకడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు పిల్లలు తల్లిదండ్రులు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు సాయంత్రం నిమర్జనం కార్యక్రమంలో పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు అక్కచెల్లెళ్లు డ్రెస్ కోడ్ పాటించాలి పిల్లల నిమజ్జనం కార్యక్రమాలు చూసి తల్లిదండ్రులు చాలా ఘోరంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రియాంక కాలనీ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నిమజ్జనాన్ని విజయవంతం చేశారు.

# రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్స్, గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలి...

### -తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్స్,గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, విద్యార్థులకు ప్రస్తుతం అందించే మెస్ చార్జీలు రూ.1500 నుండి రూ .4000 లకు పెంచాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెల్లి మహేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పేద విద్యార్థుల విద్యా,ఆర్థిక,మానసిక,ఆరోగ్య సాధనకై టిఎస్ఎస్ఎ ఆధ్వర్యంలో నవంబర్ 22న హనుమకొండలో నిర్వహించబోయే విద్యార్థి యుద్ధభేరి మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు ఎస్సీ,ఎస్టీ,బీసీ బాలురు,బాలికల వసతి గృహాలను వెళ్లి ఆయన విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ విద్యతోనే దేశం అభివృద్ధి గాంచుతుందని,అట్టి విద్యపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపితే ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు.ఇప్పటికే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్స్ తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ అన్ని గురుకులాలకు వెంటనే పూర్తి స్థాయి ప్రిన్సిపల్స్ లను నియమించాలని కోరారు. సంక్షేమ హాస్టల్స్,గురుకులాల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మిట్ చేయాలని, ప్రైవేట్,కార్పొరేట్ స్కూల్స్, కాలేజీల్లో ప్రభుత్వ సీట్లను పెంచాలని, ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు,వర్కర్స్ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని కోరారు.విద్యార్థుల కోసం డిజిటల్ లైబ్రరీ,స్పోకెన్ ఇంగ్లీష్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని,నూతనంగా ఏర్పడ్డ జిల్లా కేంద్రాలలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు,ఇంజనీరింగ్ కాలేజీలు, ఫార్మసీ కాలేజీలను ఏర్పాటు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఈ సంధర్భంగా విద్యార్థి యుద్దబేరి మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆయన విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు శ్రీనివాస్,ప్రవీణ్, నాగమణి,శోభిత,సతీష్,ఉదయ్ ,నవ్య,వీరబాబు, అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరుల త్యాగాలు మరువలేనివి

**-పోరాటయోధుల చరిత్రను పాఠ్యాంశాల్లో ముద్రించాలి**

**-ప్రపంచ స్థాయిలో సాయుధ పోరాటానికి గుర్తింపు ఇవ్వాలి**

**-తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్**



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలు మరువలేనివని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవ అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ కొనియాడారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో సెప్టెంబర్ 17నీ పురస్కరించుకొని అమరవీరులను స్మరిస్తూ మౌనం పాటించిన అనంతరం ఆయన మాట్లాడారు. నిజాం ఆకృత్యాలకు వ్యతిరేకంగా నాడు కమ్యూనిస్టులు, ప్రజలు ఎంతోమంది కాశీం రజ్వి సైన్యానికి వ్యతిరేకంగా ధైర్య సాహసాలతో పోరాటం చేషా రని గుర్తు చేశారు. సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, ధర్మభిక్షం వంటి ఎందరో పోరాట వీరులు విముక్తి కోసం పేద ప్రజల హక్కుల కోసం పోరాడి 3000 గ్రామాలను విముక్తి చేసి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచారని గుర్తు చేశారు. కొమరం భీమ్, రాంజీ గోండు వంటి నాయకులు కూడా పోరాటంలో కీలకపాత్ర పోషించారని పంతంగి వీరస్వామి గౌడ్ చెప్పుకొచ్చారు. నిజాం పాలన నుండి విముక్తి కోసం తెలంగాణలోని ప్రతి పల్లె పల్లె న యువకులు గ్రామకరక్షక దళాలుగా ఏర్పడి పోరాటం చేశారని వారి త్యాగాలు మరువలేనివని అన్నారు. అమరవీరుల త్యాగాలను నేటితరం ప్రజలు భవిష్యత్ తరాలకు తెలపాలని సూచించారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల చరిత్రను వారి పోరాటాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రభుత్వాలు పాఠ్యపుస్తకాలలో ముద్రించాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాటంలో బైరాన్ పల్లి, బాలెంల, గుండ్రంపల్లి ప్రాంతాలలో రజాకారులతో జరిగిన వీరోచిత పోరాటాలు చరిత్రలో ఎంతో గుర్తింపు పొందాయని చెప్పారు. భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా భూమి ,భుక్తి, విముక్తి కోసం జరిగిన సాయిధరైతంగా పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని పంతంగి వీరస్వామి గౌడ్ చెప్పుకొచ్చారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా విమోచన దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత నారాయణపేట** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలు ధన్వాడ పట్టణంలోని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మకాం సురేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య గోవర్ధన్ మల్లయ్య విష్ణు సుదర్శన్ రాఘవేందర్ పాల్గొనడం జరిగింది

# సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే సహించేది లేదు

### -సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లిలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, అంకుశం గ్రామంలో సీనియర్ నాయకులు మూల శంకర్ గౌడ్ లు మంగళవారం అరుణ పతాకాలు ఆవిష్కరించారు.

అనంతరం జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ నిజాం రాచరిక పాలనకు, కరుడు గట్టిన భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ వాస్తవ చరిత్రను చీకటి పొరల్లోకి నెట్టాలనుకుంటున్న బీజేపీ ఆటలు సాగనీయమని అన్నారు. భూస్వామ్య వర్గం గ్రామాలలో ప్రజల పైన బలవంతపు పన్నులు వేసేవారని, వెట్టి చాకిరి చేయాల్సిన అనివార్య పరిస్థితిని సృష్టించారు. రైతులు పండించిన పంటలపై వారికి అధికారం లేకుండా భూస్వాముల గుండాలు పండిన పంటను దోచుకునే వారు. కుల,మతాలకతీతంగా ఉచితంగా భూస్వాములు తమ ఇండ్లలో, పంట పొలాలలో, శుభకార్యాలయాల్లో ఆయా వృత్తులకు సంబంధించి పనులు బలవంతంగా చేయించుకునేవారు. ఈ భూస్వాములకు పైన ఉన్న నిజాం సర్కార్ పూర్తి అండదండలు, సాహకారాలు అందించడమే కాకుండా అవసరమైనప్పుడు ప్రజలపై దాడులు చేయడానికి సైన్యాన్ని పంపేవారని తెలిపారు. నిజాం పరిపాలనలో సమావేశాలు పెట్టుకునే హక్కు లేదు. ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడే గొంతుకలను అణిచివేసేవారు. కవులు రచయితలు, జర్నలిస్టులు, మేధావులు తమ కళాలకు గళాలకు పదును పెట్టి రాచరిక వ్యవస్థ పైకి పోరాడటానికి ప్రజలను సిద్ధం చేశారు. ఆనాడు ఆంధ్ర మహాసభ, గుత్పల సంఘం గ్రామాలలో ప్రజలను ఆర్గనైజ్ చేసి కమిటీలను నిర్మాణం చేశారు. కానీ శత్రువు మూకల చేతిలో ఉన్న బలమైన ఆయుధ సంపత్తి ఉన్నది. ప్రజలు తమ చేతికి దొరికిన కర్రలు, కట్టెలు, బరిసెలతో పోరాటం సాగించటం కష్టమని భావించిన కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ పిలుపునిందుకొని వేలాదిమంది ప్రజలు భూస్వాములపై తిరుగుబాటు చేసి వాళ్ళ చేతుల్లో ఉన్న లక్షల ఎకరాల భూములను స్వాధీనం చేసుకున్నారు. నిజాం సర్కార్ ప్రజా పోరాటాల ముందు తలవంచని పరిస్థితి ఏర్పడింది .అప్పటికే అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం పటేల్ సైన్యం ఎలాగైనా తెలంగాణ ప్రాంతాన్ని కమ్యూనిస్టుల చేతుల్లోకి పోవద్దని కుప్పకూలే దశలో ఉన్న నిజాంతోని ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొని అతనికి రాజ్ ప్రముఖ్ (గవర్నర్) పదవి ఇవ్వటమే కాకుండా ఆస్తులను, నష్టపరిహారాన్ని రాజభరణాలు, చెల్లించేలా ఆమోద పత్రాలు చేసుకున్నారు. 1956 వరకు గవర్నర్ గా నిజాం ఉన్నాడు మరి అలాంటప్పుడు బిజెపి ,ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు హైదరాబాద్ సంస్థానము విమోచన జరిగిందనీ ఎలా చెబుతారో ?సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు భాష్యాలు చెబుతూ ,ఇది హిందూ ముస్లింలకు జరిగిన ఒక సంఘర్షణగా చిత్రీకరించే దుష్ప్రచారాన్ని సిపిఐ పార్టీ ఎదుర్కొంటూ వాస్తవ చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్తున్నది. దేశ స్వాతంత్ర పోరాటానికి, హైదరాబాద్ సంస్థానంలో జరిగిన భూస్వామ్య నిరంకుశ పాలనకు ఏనాడు మద్దతు తెలుపకుండా పాలకవర్గాలకు వత్తాసు పలికిన ఆర్ఎస్ఎస్ శక్తులు నేడు చరిత్రను కప్పిపుచ్చి ప్రజలు చేసిన త్యాగాలను చెప్పకుండా చేసే అబద్ధపు ప్రయత్నాలను ఎండగడతామని తెలిపారు. ఆర్ఎస్ఎస్ శక్తులకు ఈ దేశంలో జరిగిన ఏ ప్రజా పోరాటంతో సంబంధం లేకున్నాప్పటికిని ఆ చరిత్రను మత రంగు పులిమి విభజన రాజకీయాలు తీసుకువచ్చి రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నది. ఇటువంటి దుర్మార్గమైన విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు వారి తప్పుడు విష ప్రచారం ను తిప్పి కొట్టాలి. అదేవిధంగా హైదరాబాద్ సంస్థానంలో సాగిన మహత్తరమైన ప్రజా పోరాట చరిత్ర గురించి సామాజిక మాధ్యమాల ద్వారా యువతలోకి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి

బోంతల లక్ష్మినారాయణ, జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం, పాత బెల్లంపల్లి శాఖ కార్యదర్శి మేకల తిరుపతి, లింగాపూర్ శాఖ కార్యదర్శి కందుల సుదర్శన్, అంకుశం శాఖ కార్యదర్శి బొంతల హన్మంతు, నాయకులు బైరి శ్రీనివాస్, దూలం మల్లయ్య,మూల అరుణ్ కుమార్, రెడ్డి శంకర్, తాళ్ళపల్లి శంకర్, పవన్, సురేష్, నర్సింహిమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత, పెద్ద శంకరంపేట** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో ని ప్రభుత్వ పలు కార్యాలయాల్లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ త్రివర్ణ పతాకాని ఆవిష్కరించారు. రాష్ట్రంలో 17వ తారీకు నుండి వారం రోజుల పాటు ప్రజా పాలన కార్యక్రమం జరుగుతుంది. పెద్ద శంకరంపేట గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకట్ రాములు మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్ల ద్వారా అర్హులైన మహిళలకు ప్రభుత్వ పథకం ద్వారా 500 కే సబ్సిడీ సిలిండర్ పత్రాలను పంపిణీ చేయబడతాయని. అన్నారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకట రాములు, పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి పటేల్, అలుగుల సత్యనారాయణ, విగ్రం వేణుగోపాల్ గౌడ్, ఆర్ ఎన్ సంతోష్, సుభాష్ గౌడ్, సాకలి నారాయణ, లొద్ద లక్ష్మయ్య, నరసింహా చారి, పున్నయ్య, అంగన్వాడి టీచర్లు సరళ, స్వరూప, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఎగరవేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా



**అక్షరవిజేత వరంగల్ బ్యూరో** తెలంగాణ విలీన దినోత్సవ సందర్భంగా శివనగర్ లోని సిపిఐ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాడుతూ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం వెట్టిచారికి విముక్తి కోసం జరిగిన వీరోచిత పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ. లేదని, నైజాం మూకలు చెలరేగి ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసేవారన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని, తెలంగాణతో పాటు కర్ణాటకలోని మూడు, మహారాష్ట్రలోని ఐదు జిల్లాలతో కలిసి తెలంగాణ హైదరాబాద్ సంస్థానం ఉండేదన్నారు.

హైదరాబాద్‌లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర లిఖించాలని డిమాండ్ చేశారు. పాలకుల తీరు మారనందున సామాజిక, ప్రజా తెలంగాణ కోసం మరో పోరాటానికి యువత సిద్ధంగా ఉండాలని, హిందు, ముస్లిం తగాదాలు పెట్టే వికృత ఆగడాలను ఎదిరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో

గన్నవరం రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు బుస రవీందర్ వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ ఖిలా వరంగల్ మండల కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి శరత్ మహ్మద్ యాకుబ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దామర కృష్ణ ఖిలా వరంగల్ మండల సహాయ కార్యదర్శి ఓర్స్ రాజు జాన్ పాల్ సిపిఐ నాయకులు మహమ్మద్ ఖాసిం జన్ను రాజు కరుణాకర్ .కిరణ్ ప్రశాంత్ .శంషాద్దీన్. శ్రీను. రమేష్ .వేల్పుల బాబు. బిరు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం



**అక్షర విజేత మరిపెడ:-** "తెలంగాణా ప్రజా పాలన దినోత్సవాన్ని" పురస్కరించుకొని మరిపెడ మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ నందు 'జెండా ఆవిష్క రణ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఇ. అనంతరావు నాటి ఉద్యమ స్ఫూర్తి రగిలించిన అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ జాతి అస్థిత్వానికి మార్గదర్శకాలు అని, వారి ఆదర్శాలు విద్యార్థులకు స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, దేవులా, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, రమేష్ రెడ్డి, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబూరావు, అనిత, సుధా, మంజుశ్రీ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరాటాలకు పురిటి గడ్డ ఉమ్మడి నల్గొండ జిల్లా

**-రజాకార్లను తరిమి కొట్టిన మల్లారెడ్డి గూడెం గ్రామ ప్రజలు**

**-బాలెంల పోరాటం చరిత్రాత్మకం**

**-నాటి అమరుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధి.**

**-తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి నిరంజన్**




**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** పోరాటాలకు పురిటి గడ్డ ఉమ్మడి నల్గొండ జిల్లా అని రాష్ట్ర బి. సి కమిషన్ చైర్మన్ జి నిరంజన్ అన్నారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు పుష్పాంజలి ఘటించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు.తదుపరి జాతీయ గీతాన్ని, రాష్ట్రీయ గీతాన్ని ఆలపించారు.

ఈ సందర్భంగా బి సి కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ రాచరిక వ్యవస్థ నుండి ప్రజా స్వామ్య వ్యవస్థ ఆవిర్బవానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ , రైతాంగ పోరాట యోధులకు అలాగే స్వాతంత్ర్య సమర యోధులకు జోహర్లు అని అన్నారు.

సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు కీలకమైన రోజు. నిజాం రాజ్య నుండి భారత్ దేశంలో వీలనమై 76 సం. లు పూర్తి చేసుకొని 77 సం. లోకి అడుగుపెడుతున్న శుభ సందర్బంగా హాజరైన ప్రజా ప్రతి నిధులకు,జిల్లా న్యాయ మూర్తులు, అధికారులు, అనధికారులు,పాత్రికేయులకు, కర్షక, కార్మిక,ఉద్యమ కారులకు, విద్యార్థిని విద్యార్దులకు,జిల్లా ప్రజలందరికి శు భాకాంక్షలు.

నేటి ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మన సొంతం కావటానికి ఎంతో మంది ఈ గడ్డ మీద ప్రాణ త్యాగాలు చేశారు.ఆనాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధి కి నాంది .

దేశమంతా 1947 ఆగస్టు 15 నాడు స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంతుంటే హైదరాబాద్ సంస్థానం ప్రజలు మాత్రం స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే ఉన్నారు.

1920 వరకు ఎలాంటి నిజాం రాజ్యం లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు లేవు. నిజాం రాజ్యం స్వతంత్ర్యంగా ఉంటుందని నిజాం రాజు ప్రకటించారు.కానీ సంస్థానంలోని భూస్వాములు, జామిందార్లు, జాగిర్దార్లు, దేశముఖ్ లు ప్రజలను వేదించారు.రైతుల చేతికి వచ్చిన పంటను దోచుకోవటం, స్థానిక భాషను అణిచివేయటం, వెట్టిచాకిరీ, బానిసత్వం,రజాకార్ల దమనకాండ కొనసాగింది.

నిజాం రాజ్యం లో కనీస హక్కుల కోసం పోరాడిన వారిని, దౌర్జన్యలను ఎదురించిన వారిపై దాడులు ఎక్కువ కావటంతో ప్రజలు ఎదురు తిరిగారు. తెలంగాణ ప్రజలు చైతన్యవ%శీ%తులు కావటంలో ముఖ్య కారణం గ్రంధాలయ ఉద్యమం.1901 లో మొదటి గ్రంధాలయం శ్రీ కృష్ణ భాష నిలయాన్ని మునగాల రాజా నాయని వెంకట రంగారావు స్థాపించారు. 1904 లక్ష్మణరావు కృషి తో హన్మకొండ లో నరేంద్ర భాష నిలయాన్ని స్థాపించారు. ప్రతి సంవత్సరం గ్రంధాలయం మహా సభలు జరుపుతూ ప్రజలలో చైతన్యం తీసుకొచ్చారు.

1933 నుండి 1946 వరకు 13 ఆంధ్ర మహాసభలు జరిగి తెలంగాణ ఉద్యమం లో ప్రముఖ పాత్ర పోషించాయి.ఆనాడు జరిగిన ప్రజా పోరాటాలలో నల్గొండ ప్రజల పోరాట ఘటిమ కీలకమైనది.

నల్గొండ జిల్లా నుండి బి నరసింహారెడ్డి, బి ధర్మబిక్షం, ఆరుట్ల రామ చంద్ర రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి.. మొదలగు వారు ఎందరో తెలంగాణ త్యాగధానులు తెలంగాణ ఉద్యమాని ప్రభావితం చేశారు.రాచరిక వ్యవస్థ కు జరిగిన పోరాటం లో మొదటి సారి అనువులు బాసిన దొడ్డి కొమరయ్య స్ఫూర్తి తో ఉద్యమం తీవ్రతరమైనది.ప్రజాపాలన:

ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్ళి ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం ఆరు గ్యారంటీల పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు 475 గ్రామ పంచాయితీలు, 5 మున్సిపాలిటీల ద్వారా 6 గ్యారంటీలైన మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు మరియు చేయుత పథకాల అమలు కొరకు 3 లక్షల 76 వేల 419 దరఖాస్తులను స్వీకరించి ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించుటకు సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరగింది.

మహాలక్ష్మి పథకం అమలు:

హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే అమలు ప్రారంభించి చరిత్ర సృష్టించింది. ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ... ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకూ రాష్ట్రంలో 87.12 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారు. తద్వారా మహిళలకు 2958 కోట్ల రూపాయలు ఆదా చేయగలిగాం.

ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకూ 2 కోట్ల 36 లక్షల 64 వేల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీనిద్వారా మహిళలకు రూ.67 కోట్ల 52 లక్షలు లబ్ది చేకూరింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు:

రాష్ట్రంలో నిరుపేద సైతం కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి ఖరీదైన వైద్యాన్ని పొందాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అందించే వైద్య చికిత్సల పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచింది. కొత్తగా 163 చికిత్సలను ఈ పథకంలో చేర్చింది. మొత్తం 1835 చికిత్సలకు 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందుతోంది.

ఈ పథకం వల్ల సూర్యాపేట జిల్లాలో 21 వేల 295 మంది పేదలు చికిత్స పొందగలిగారు.

రూ. 500 కే వంటగ్యాస్ సిలెండర్ పంపిణీ:

ఆడబిడ్డల కన్నీళ్లు తుడవాలన్న లక్ష్యంతో ప్రారంభించిందే మహాలక్ష్మి పథకంలోని మరో పథకం 500 రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వాలన్న ఆలోచన. ఈ కార్యక్రమాన్ని ఈ ఏడాది ఫిబ్రవరి, 27న ప్రారంభించాం. 40 లక్షల మంది లబ్ధిదారులతో మొదలైన ఈ పథకం, ప్రస్తుతం రాష్ట్రంలో 42.90 లక్షల మంది లబ్ది పొందుతున్నారు.

ఈ పథకం కింద సూర్యాపేట జిల్లాలలో రూ 1 లక్ష 48 మందికి లబ్ధి చేకూరుతోంది. దీనికి గాను ప్రభుత్వం రూ 8 కోట్ల 24 లక్షలు సబ్సిడీ అందజేసింది.

గృహజ్యోతితో పేదల ఇంట వెలుగులు:

అల్పాదాయ వర్గాలవారికి విద్యుత్ బిల్లుల భారం తగ్గించి, వారి గృహాలలో చీకట్లను పారదోలి, విద్యుత్ కు కాంతులను నింపేందుకు గృహజ్యోతి పథకం అమలు చేస్తున్నాం. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే ప్రతి ఇంటికి ఉచిత వెలుగులు పంచుతున్నాం. ఈ పథకాన్ని 2024 మార్చిలో ప్రారంభించాం. ప్రస్తుతం రాష్ట్రంలో 48 లక్షల 62 వేల 682 మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు.

సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకూ 1 లక్ష 69 వేల 326 లబ్దిదారులకు ఈ పథకంతో లబ్దిచేకూరుతోంది. ఈ పథకం కింద ప్రభుత్వం ఇప్పటివరకూ రూ.28 కోట్ల 42 లక్షలు సబ్సిడీ అందజేసింది.

ఇందిరమ్మ ఇళ్ళు:

పేద, బడుగు వర్గాల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లు పేరుతో నూతన గృహనిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. భద్రాద్రిలో పరమ పవిత్రమైన శ్రీరాముని సన్నిధిలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఈ పథకం ద్వారా ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3,500 ఇళ్ళ చొప్పున రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరంలో 4,50,000 ఇళ్ళ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నాం.

రైతన్నలకు రూ. 2 లక్షల వరకూ రుణ మాఫీ:

మా ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు రెండు లక్షల రూపాయల వరకూ రైతుల రుణాలను మాఫీ చేశాం. రుణ మాఫీతో తెలంగాణలో రైతులు రుణ విముక్తులై స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారు. ఈ 2 లక్షలరూపాయల లోపు రుణ మాఫీ కి గాను రాష్ట్రంలో 22 లక్షల 22 వేల 67 రైతుల లోన్ అకౌంట్లకు 17869 కోట్ల 21 లక్షల రూపాయలను జమ చేయడం జరిగింది.

సూర్యాపేట జిల్లాలో 1 లక్ష 545 మంది రైతుల ఖాతాలలో రుణమాఫీ కింద రూ.838 కోట్ల 69 లక్షలు జమ చేయడం జరిగింది.

రైతు భరోసా:

అర్హులైన రైతు లందరికీ రైతు భరోసా పథకాన్ని ఎకరానికి 15 వేల రూపాయల చొప్పున అందించాలన్నది. మా ప్రభుత్వ సంకల్పం. గతంలో అమలు జరిగిన రైతు బంధు పథకం కింద ఎకరాకు సంవత్సరానికి 10 వేల రూపాయలు మాత్రమే చెల్లించారు. మా ప్రభుత్వం విధి విధానాలు రూపొందించి త్వరలో రైతు భరోసా పథకం అమలు చేయబోతోంది.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా జడ్పీ సీఈఓ వి అప్పారావు ఆర్డీవో వేణుమాధవ్ డి ఎఫ్ ఓ సతీష్ కుమార్ తాసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి డిటిడిఓ శంకర్ డిఇఓ అశోక్ ఎస్సీ అభివృద్ధి అధికారి లత బిసి అభివృద్ధి అధికారి అనసూయ కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ జగదీశ్ రెడ్డి డిపిఓ కే నారాయణ రెడ్డి డిడబ్ల్యుఓ నర్సింగరావు డివైస్ ఓ రామచంద్రరావు సిపిఓ ఎల్ కిషన్ అధికారులు ప్రజా ప్రతినిధులు స్వాతంత్ర సమరయోధులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం జాతీయ జెండాను ఆవిష్కరించిన తెలంగాణ ఢిల్లీ అధికార ప్రతినిధి, రాష్ట్ర సలహాదారులు ఎమ్మెల్యేలు ,జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ పాల్గొన్న.

**– ఢిల్లీ అధికార ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి కి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు .**



**అక్షర విజేత గద్వాల్ టౌన్** గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఢిల్లీ అధికార ప్రతినిధి ప్రభుత్వ సలహాదారుడు ఏపీ జితేందర్ రెడ్డి మరియు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్.జిల్లా ఎస్పీ అడిషనల్ కలెక్టర్ తెలంగాణ ప్రజా పాలన పురస్కరించుకొని జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు.బాల భవన్ చిన్నారులు చే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఢిల్లీ అధికార ప్రతినిధి ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, తిలపించారు.అనంతరం విద్యార్థులకు ఢిల్లీ అధికార ప్రతినిధి ఎమ్మెల్యే కలెక్టర్ బహుమతులు అందజేశారు ఢిల్లీ అధికార ప్రతినిధి ప్రభుత్వ సలహాదారులు మాట్లాడుతూ ప్రజలందరికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సత్యం పది సెప్టెంబర్ 17 ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహిస్తూ ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మేరకు అభయ హస్తంగా హామీలను ఒక్కొక్కటి అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచి అమలు చేయడం ప్రారంభించడం జరిగింది.

మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇచ్చిన హామీ ఆరోగ్యారెంటీలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం బాధ్యతను స్వీకరించి నలుగు గంటల అమలు చేసి చరిత్ర సృష్టించింది ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యతరుస్తూ ఆర్టీసీ బస్సులో ఉచిత సౌకర్యంలో కల్పించారు ఈ పథకం ద్వారా ఇప్పుడు ఇప్పటివరకు రాష్ట్రంలో 87 కోట్ల 12 లక్షల ఉచిత ప్రయాణం మహిళలు చేశారు తదిత ద్వారా మహిళలకు 2,985 కోట్ల రూపాయలు ఆదా చేయగలిగాం ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు ఒక్క కోటి పది లక్షల రూపాయలు 23 వేల మంది మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం వినియోగించుకున్నారు. మహిళలకు 35 కోట్ల 55 లక్షల 89 వేల రూపాయలు చేకూరింది.

రాష్ట్రంలో నిరుపేద సైతం కార్పొరేట్ ఆసుపత్రిలో వెళ్లి ఖరీదైన వైద్యం పొందడానికి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వ అధికారుల వచ్చినటువంటి రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద వైద్య చికిత్స పరిమితకు ఐదు లక్షల నుండి 10 లక్షలు వరకు కొత్త 63 చికిత్సలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.500 కేక్ సిలిండర్ ఆడబిడ్డల కన్నీరు పూచడానికి లక్ష్యంగా ప్రారంభించి మహాలక్ష్మి పథకంలో భాగంగా మరో పథకం 500 కే గ్యాస్ సిలిండర్ వెయ్యాలని ఆలోచనతో ఈ కార్యక్రమం ఏప్రిల్న ప్రారంభించింది 45 లక్షల మంది లబ్ధిదారులకు మొదలైన ఈ పథకం ప్రస్తుతం రాష్ట్రంలో 42 లక్షల 90000 మంది లబ్ధి పొందుతున్నారు.గృహ జ్యోతి ద్వారా పేద ఇంట్లో వెలుగులు విద్యుత్ భారంతో భారీగా తగ్గించే వారి గృహాల జీవితం కొనడానికి విద్యుత్ కాంతులను గృహ పథకం ద్వారా అమలు చేస్తూ 28 కన్నా తక్కువ ఉన్న విద్యుత్ వాడే ప్రతి ఇంటికి ఉచితంగా వెలుగులు పంచుతుంది మార్చిలో మీ పథకం ప్రారంభించి ప్రస్తుతం రాష్ట్రంలో 48 లక్షల 62,8682 మంది ఈ పథకం లబ్ధి పొందుతున్నారు. ఈ జిల్లాలో 2,92, లక్షలు 916 కుటుంబాలు ఈ పథకం లబ్ధి పొందుతున్నారని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు పేద బడుగు వర్గాల సొంతింటి కల నెరవేర్చుటకు అందరం మా ఇల్లు పేరుతో నూతన గృహ నిర్మాణ కార్యక్రమం ప్రభుత్వం ప్రారంభిస్తుందని శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు.

రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ. మా ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం రెండు లక్షల రుణమాఫీ రైతుల కు చేశాను రుణమాఫీతో తెలంగాణ రాష్ట్రం రైతుల రుణ విమోచన స్వేచ్ఛ వాయుగా పిలుచుకుంటున్నారు ఈ రెండు లక్షల లోపు రుణమాఫీ రాష్ట్రంలో 22 లక్షల 22వేల 67 రైతుల లోన్లు అకౌంట్ కు 17,869 కోట్లు 21 లక్షల రూపాయలు జమ చేయడం జరిగింది. ఈ జిల్లాలో 45,202 మంది రైతుల ఖాతాలో రుణ మాఫీ కింద 392 కోట్ల 79 లక్షల రూపాయలు జమ చేయడం జరిగింది. రైతు భరోసా అర్హులైన రైతులందరికీ రైతు భరోసా పథకం 15 వేల రూపాయల చొప్పున ఈ ప్రభుత్వం సంకల్పం రైతుబంధు ఎకరానికి 15 రూపాయలు చెల్లించండి మా ప్రభుత్వం విడుదలవారీగా త్వరలో రైతులకు రైతుబంధు పథకం అమలు చేయబోతుంది.విద్యా వ్యవస్థలు వినితమైన మార్పులు తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థలు మెరుగైన ప్రజలకు తెలంగాణ విద్యా కమిషనర్ను ప్రభుత్వం ఏర్పాటు చేసి అంగన్వాడీ ఫ్రీ ప్రైమరీ స్కూల్ గా మార్చింది ప్రాథమిక పాఠశాలలో మొదలైన విశ్వవిద్యాలయాలు నాణ్యతమైన విద్యను విద్యాబోధన శిక్షణ ఉపాధి కల్పన ఒక మిషన్ మోడల్ గా చేయాలని ప్రభుత్వం సంకల్పించుకుంది పాఠశాల తెరిచిన వెంటనే పిల్లలందరికీ యూనిఫాంలో పాటక పుస్తకాల అందించి అమ్మ ఆదర్శ పాఠశాలలో కమిటీ ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ప్రతి నియోజకవర్గంలో ఒక ఆహ్లాదకరమైన 25 ఎకరాల స్థలంతో ఇంటిగ్రేడ్ మోడల్ స్కూల్ను నిర్మాణం చేయబోతున్నారం అని పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా విమోచన దినోత్సవ వేడుకలు

**–తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలు**



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి ఆగస్టు 15 1947లో స్వాతంత్రం వస్తే తెలంగాణలోని పది జిల్లాలకు సెప్టెంబర్ 17 1948లో స్వాతంత్రం రావడం జరిగింది... అప్పటి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు నిజాం నవాబు అయిన కాశీం రిజ్వి లొంగిపోయి తెలంగాణ ప్రజలకు నిజమైన స్వాతంత్రాన్ని అందించడం జరిగింది... భారతీయ జనతా పార్టీ గత 25 సంవత్సరాల నుండి సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని పోరాటం చేస్తూనే ఉంది... సెప్టెంబర్ 17 నాడు ఎన్ని ఆంక్షలు విధించిన భారతీయ జనతా పార్టీ జాతీయ జెండాను ఎగురవేస్తూనే వస్తుంది.... ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అనే పేరు కాకుండా తెలంగాణ స్వాతంత్ర దినోత్సవం అని ప్రకటించాలి... తెలంగాణ స్వాతంత్ర దినోత్సవానికి ప్రజా పాలన అనే పేరు పెట్టడం సరైన విధానం కాదు.... ప్రజలకు అర్థమయ్యేలా తెలంగాణ స్వాతంత్ర వేడుకలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, గజ్జల వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్ గోగుల రమేష్, జిల్లా కార్యదర్శి సంధ్యాల సైదులు, మండల అధ్యక్షులు పేర్వాల లక్ష్మణరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ధరావత్ శ్రీనివాస్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు పాటి కరుణాకర్ రెడ్డి, బిట్టు నాగరాజు, పట్టణ కార్యదర్శి పంతంగి సాలయ్య, ఓబీసీ మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు రాపోలు ఉపేందర్, పట్టణ నాయకులు బత్తుల బాబు, జోగం సాయి, మండల నాయకులు బరిసెట్టి సోమయ్య ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ జాతి సాంస్కృతిక పునర్ వైభవం సాధిద్దాం - సరితమ్మ...

**– తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన.**

**– జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.**



**అక్షర విజేత గద్వాల్ టౌన్** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది..తదనంతరం పట్టణంలోని స్మృతి వనంలో సీనియర్ సిటిజన్ ఫోరం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన నివాళులు కార్యక్రమంలో సరితమ్మ హాజరై అమరవీరుల స్తూపం వద్ద నివాళు అర్పించారు..అనంతరం సరితమ్మ మాట్లాడుతూ రాచరిక పాలన,దొరల దాష్టీకం అంతమైన సందర్భం భారతావనిలో విలీనంతో మొదలైన ప్రజాస్వామిక ప్రస్థానం ప్రజాపాలనలో జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం.. ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన అందజేయాలనే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగుతుందని సరితమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు,ఆయా మండలాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకున్న స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల బిఆర్ఎస్ నిరసన

**–తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి మాట్లాడిన టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ మున్సిపల్ ఛైర్పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ, టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** తెలంగాణ రాష్ట్రం పేరు ఎత్తితే తుపాకులతో కాల్చితామన్న వారే నేడు రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.తెలంగాణ పేరు ఉచ్చరించలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గెలిపించడం తెలంగాణ ప్రజలు చేసుకున్న దురదృష్టం 14 ఏళ్ల పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్ని వర్గాల ఆమోదంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా సెక్రటేరియట్, అమర జ్యోతి, అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని పెద్ద కూడలిగా మార్చారు ఆ కూడలిలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని ఆలోచన చేశారని ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని నేల్కొల్పడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టొద్దని మేము చెప్పడం లేదు కానీ ఆ స్థలంలో పెట్టకూడదని ఇక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాత్రమే పెట్టాలి తెలంగాణ తల్లి విగ్రహం కాకుండా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం దుర్మార్గమైన చర్య మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన 150 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన లైబ్రరీకి తాళం వేశారూ ఇది సరికాదు ముఖ్యమంత్రి రేవంత్ పోలీసుల అండతో చేస్తున్న దుందుడుకు దుర్మార్గపు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉంది.

# 27 వ వార్డ్ లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**అక్షర విజేతసూర్యాపేట ప్రతినిధి** జిల్లా కేంద్రం లో గల స్థానిక 27 వ వార్డ్ లోనీ అంగన్వాడి కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంఘనం గా జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా వార్డ్ కౌన్సిలర్ చిరివెళ్ల లక్ష్మి కాంతమ్మ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఇప్పుడు తెలంగాణ లో ప్రజా పాలన నడుస్తుంది అని,గౌరవ మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి సారధ్యంలో సూర్యాపేట నియోజకవర్గం మార్పు చెందబోతుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్ లు పద్మ, శారద,సునీత అంగన్వాడి ఆయాలు శ్రీలత, నాగమణి, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## బమాగి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ టి సుబ్బిరాం రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్న

-మాగి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ జనరల్ సెక్రెటరీ పండరి



**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని మంగళవారం నాడు గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం అయినటువంటి టి సుబ్బిరామిరెడ్డి జన్మదిన. శుభాకాంక్షలు తెలపడం జరిగింది అదేవిధంగా కేక్ కట్ చేయడం జరిగింది మాగి గాయత్రి షుగర్స్ ఎంప్లాయిస్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి జై ప్రదీప్ మరియు ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ పండరి అదేవిధంగా ఎన్నో కుటుంబాలు నడుస్తున్న గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యజమాన్యానికి ధన్యవాదాలు తెలిపిన కార్మిక సోదరులు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జై ప్రదీప్ మరియు జనరల్ సెక్రెటరీ పండరి సత్యనారాయణ ఎం నరేష్ మెకానికల్ జి ఎం శ్రీనాథ్ రెడ్డి రాజబాబు గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు పాల్గొన్నారు.

## భక్తుల కోలాహల మధ్య గంగకు చేరిన గణనాథులు



**అక్షర విజేత, ఆర్మూర్ :** భీంగల్ పట్టణంలోని మంగళవారం రోజున గణేష్ నిమజ్జనం ఉత్సవ కమిటీలు డబ్బు, చప్పులతో, కోలాటాలతో నృత్యాలతో మహిళలు పిల్లలు, పురుషులు ఘనంగా నిర్వహించారు. గత 11 రోజులు పూజలు అందుకున్న గణ నాథుడు గణపతి బొప్పా మోరియా అంటూ భక్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గంగకు చేర్చారు .నిమజ్జనం సందర్భంగా మంగళవారం ఉదయం గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి గుమ్మడికాయతో దిష్టి తీసి వేత పండితుల మంత్రోచ్చారణా లతో ప్రత్యేక వాహనాలపై శోభాయాత్రకు కదం తొక్కారు అన్న సత్రాలతో ప్రసాదాలు. ప్రసాదాల పంపిణీలతో భీమ్గల్ పట్టణం ఆధ్యాత్మిక శోభను అలుముకున్నాయి. పట్టణ మొత్తం గణనాథుని ఊరేగింపు మారుమోగింది. పలు వినాయక ఉత్సవ కమిటీ లు ప్రత్యేక దుస్తులు, ధరించి రంగులు చల్లుకుంటూ ఆకట్టుకున్నారు .మహిళలు ,పిల్లలు ,పెద్దలు యువకులు ,నృత్యా లు చేస్తూ ఆకట్టుకున్నారు.

పోలీస్ భారీ బందోబస్తు...

భీంగల్ సిఐ నవీన్ కుమార్, ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. పలుచోట్ల స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరై నిమజ్జనం ఊరేగింపులను ప్రారంభించారు.

## ఆటో బోల్తా - బాలుడి మృతి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలో సోమవారం మధ్యాహ్నం సమయంలో ఆపే ఆటో నం.టిఎస్16యుబి8337 గల ఆటో భీంగల్ నుండి కేసీఆర్ కాలనీ, భీంగల్ కి 5 గురు వ్యక్తులతో వెళుతుండగా ఆటో నడుపుతున్న డ్రైవర్ షేక్ సలీం తన ఆటోని అతివేగంగా ఆజాగ్రత్తగా నడపడం వలన అతనికి ఆటో కంట్రోల్ గాక సంతోష్ నగర్ తాండా దాటిన తర్వాత రోడ్డుపై ఆటో పల్టీలు కొట్టినందున ఆటోలో ఉన్న సయ్యద్ రియాన్, (9) యొక్క తలకి బలమైన గాయాలు అయి చనిపోయినాడు. ఆటోలో ఉన్న బేగం గారి చేయికి గాయాలు అయ్యాయి. మిగతా ఎవరికి ఎలాంటి గాయాలు కాలేవు అని మృతుని తండ్రి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది.

## ఆర్మూర్ మున్సిపల్ ప్రజాపాలన కార్యక్రమంలో అపశృతి



**అక్షర విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ నియోజకవర్గం లోని ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన జాతీయ జెండా కార్యక్రమం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆర్మూర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం రసబసగా మారడమే కాకుండ, ఆపశృతిగా మారింది. మంగళవారం ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా నూతన చెత్త బండిని మున్సిపల్ చైర్మన్ తో పాటు, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కమిషనర్ లు ప్రారంభించారు. కాగా చెత్త బండి అద్దాలను కౌన్సిలర్ ద్వంసం చేశారు. వ్యూరాల్లోకి వెళ్తే ఈ విధంగా వివరాలు ఉన్నాయి. గత 12 నెలల నుండి ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 36, వ వార్డుకు చెత్త బండి రావడం లేదని, పలుమార్లు ప్రజలందరూ తనను నిలదీస్తున్నారని, 36వ, వార్డుకు చెత్త బండి రావడంలేదని, పలుమార్లు వార్డు ప్రజలు, కౌన్సిలర్ డార్లింగ్ తో కలిసి మున్సిపల్ కార్యాలయంలోకి వచ్చేసిన ఆదికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు పట్టించుకున్న దాఖలాలు లేవని 36వ వార్డు కౌన్సిలర్ డార్లింగ్ రమేష్ పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంతో తమ 36వ వార్డు లోగల ప్రజలు నానా ఇబ్బందులకు గురి కావడమే కాకుండా, రోగాలకు సైతం గురయ్యారని, అయినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని కౌన్సిలర్ డార్లింగ్ రమేష్ పేర్కొన్నారు. నూతల చెత్త బండి వచ్చినప్పటికీ దానిని మునిసిపాట్లు ఉంచి, తన వార్డుకు పంపించలేదని కౌన్సిలర్ డార్లింగ్ రమేష్ అధికారుల తీరు పట్ల అసంతృప్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా చెత్త బండి అద్దాలను ధ్వంసం చేయడం పట్ల ఈ విషయం సోషల్ మీడియాలో జోరుగా చెక్కర్లు కొడుతోంది.

## చంద్రాయన్ పల్లి లో నిమజ్జనానికి బయలుదేరిన గణపతి

-స్నేహబంధం యూత్ వినాయకుడు

-అన్నదాత కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆశాదీప్ రెడ్డి.



**అక్షరవిజేత,చారకొండ:** బొజ్జ గణపయ్య తొమ్మిది రోజులు నవరాత్రులు ముగించుకుని నిమజ్జనానికి బయలుదేరుతున్న మండలంలోని గణనాథులు.మండలంలోని చంద్రాయన్ పల్లి లో స్నేహబంధం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని నిమజ్జనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అన్నదాన కార్యక్రమానికి అన్నదాత అయినటువంటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాండ్ర కాయతి ఆశాదీప్ రెడ్డి పాల్గొన్నారు.గణేశుని లడ్డు వేలంపాట లో దేరంగుల వెంకటయ్య తండ్రి రాములు,21,216 రూపాయలు కైవసం చేస్తున్నారు.అదేవిధంగా బాల వినాయకుడు లడ్డు వేలం పాట 12516 రూపాయలు బాధగొని బుచ్చయ్య గౌడ్ దక్కించుకున్నారు.చిన్ని వినాయకుడు వేలంపాట ఆఫీస్ బాలచంద్రి 8016 రూపాయలకు కైవసం చేస్తున్నారు. ఆటపాటలతో,మహిళలు బతుకమ్మ సంబరాలతో కనువిందుగా నిర్వహించారు. స్నేహబంధం యూత్ అద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో నాయకులకు,కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు నా దృష్టికి వస్తే సాధ్యమైనంతవరకు పరిష్కరించే విధంగా మీకు అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని అన్నారు,అదేవిధంగా గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనానికి తోచిన ఆర్థిక సాయం అందజేశానని,ఇంకా గ్రామంలో సేవ చేయడానికి మీకు తోడుగా ఉంటానని అన్నారు. గణనాథుని నవరాత్రి ఉత్సవాలకు అన్నదానం ఏర్పాటుచేసి,మాకు సమయం ఇచ్చి మా గ్రామానికి వచ్చినందుకు గ్రామ స్నేహబంధం యూత్ ఆధ్వర్యంలో ఆశాదీప్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు బాలరాం గౌడ్, వెంకటయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బదగొని సాంబయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ సోప్పరి పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాధగోని వీరయ్య గౌడ్, జెసిబి వెంకటయ్య, కూకుడాల శ్రీను,జమ్ముల బాల్చంద్రి,చిలికేశ్వరం నారయ్య,జమ్ముల పుష్పాలు, చిలికేశ్వరం శంకర్,జమ్ముల శంకర్,సామాజిక తెలంగాణ రిపోర్టర్ చిలికేశ్వరం చరణ్ రామస్వామి,జమ్ముల నిరంజన్,బాధగొని వెంకటయ్య గౌడ్,రేపని రమేష్ రాజు,తెల్లయ్య,గడ్డమీది శ్రీను బృందం, స్నేహబంధం యూత్ నాయకులు,యువతి యువకులు,గ్రామ ప్రజలు,పెద్దలు, మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలతో సమీక్ష సమావేశం



**అక్షర విజేత, మోర్తాడ్ :** రాష్ట్రకమిషనర్ మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని ఐసిడిఎస్ భీంగల్ ప్రాజెక్టు పరిధిలో ఐసిడిఎస్, హెల్త్ డిపార్ట్మెంట్ ల తో ప్రత్యేక సమీక్ష సమావేశం, సమన్వయ సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రాజెక్టు సిడిపిఓ అధికారినిఐ. స్వర్ణలత మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలలో 0 నుండి 6 సంవత్సరాల పిల్లల యొక్క పెరుగుదల పర్యవేక్షణ నిర్వహించిన తర్వాత, పోషకాహారం లోపంతో బాధపడుచున్న పిల్లలను, అనగా అతి తీవ్ర లోప పోషణ, తీవ్ర లోప పోషణ అతి తక్కువ బరువు తో ఉన్న పిల్లలను గుర్తించి, వారికి సరైన సమయంలో ఆరోగ్య చికిత్స జరిగేలా చూడాలని, మెడికల్ ఆఫీసర్లు మరియు హెల్త్ సూపర్వైజర్లకు తెలియజేయడం జరిగినది.అతి తీవ్ర లోప పోషణతో బాధపడుతున్న పిల్లలకు ఆకలి పరీక్ష నిర్వహించుటలో, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచుటలో తగు సహకారం అందించవలసిందిగా కోరడమైనది. ఈ సమావేశంలో ఏసిడిపిఓ జ్ఞానేశ్వరి, భీంగల్, కమ్మర్పల్లి ,వేల్పూర్, ఏరుగట్ల ,సిరికొండ మండలాల మెడికల్ ఆఫీసర్లు, హెల్త్ సూపర్వైజర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు, ఆయాలు,పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క), భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,



**అక్షర విజేత వెంకటాపురం :** ములుగు జిల్లావెంకటాపురం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర గ్రామ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క), భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ జిల్లా కలెక్టర్ దివాకర్ టి.యస్,ఎస్పీ శివం ఉపాధ్యాయ, పాల్గొన్నారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ మారుమూల గిరిజన బిడ్డలు, గిరిజనేతరులు ఈప్రాంత ప్రజలు ఇంటర్మీడియట్ చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించడం కొరకు ఈ కళాశాల ఉపయోగపడుతుందని రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ప్రభుత్వం ప్రారంభమైన వెంటనే జూనియర్ కళాశాల కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ని కోరగా వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి,జూనియర్ కళాశాల నిధులు మంజూరు చేయడం జరిగింది. పనులు కూడా త్వరగా పూర్తి చేసి కళాశాల ప్రారంభించడం గిరిజన ప్రాంత ప్రజలకు చాలా మేలు కలుగుతుందని తెలియజేశారు.

భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో జూనియర్ కళాశాల ప్రారంభించడం ఆనందంగా ఉందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కి,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కి, మరియు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరపర మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి భద్రాచలం నియోజకవర్గం ప్రజల తరపున ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హుస్సేన్, చిడెం మోహన్ రావు, పాయం రమణ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## జూనియర్ అథ్లెటిక్స్ ఓవరాల్ చాంపియన్షిప్ కస్తూర్బా విద్యార్థుల కైవసం



**అక్షర విజేత, మోర్తాడ్ :** జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక రాజరాం స్టేడియంలో నిర్వహించిన సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్ పోటీల్లో భీమ్గల్ కస్తూర్బా పాఠశాల విద్యార్థులు 13 మెడల్స్ సాధించి టోర్నీ ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. ఇందులో 2- గోల్డ్ 5- సిల్వర్ 6- బ్రాంజ్ మెడల్స్ సాధించారు. సౌందర్య 400 మీటర్ల పరుగు లో గోల్డ్, లాంగ్ జంప్ లో బ్రాంజ్, సరస్వతి 1500 మీ పరుగు లో గోల్డ్ , లాంగ్ జంప్ లో బ్రాంజ్, పవిత్ర 100 మీ లో సిల్వర్, సుజాత 1500 మీ లో సిల్వర్, స్పందన అండర్ -18 లో షాట్ పుట్ లో సిల్వర్, శిరీష, సునీత షాట్ ప్యూట్ లో సిల్వర్, బ్రంజీ, సోనియా 400 లో బ్రాంజ్, ఇందు 300 మీటర్ లాంగ్ జంప్ లో బ్రాంజ్ మెడల్, అంజలి సిల్వర్ మెడల్స్ సాధించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి డి స్వామి క్రీడాకారులను, కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి ను, వ్యాయామ ఉపాధ్యాయురాలు సువర్ణ ల ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ టీచర్ వసంత తదితరులు పాల్గొన్నారు.

# అస్తిత్వం పేరుతో ప్రముఖుల ఖ్యాతిని తాకట్టు పెట్టొద్దు



ఏ రాష్ట్రమైనా సంస్కృతి, చరిత్రను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ఉన్న గౌరవాన్ని తక్కువ చేసే ప్రయత్నం చేయరాదు. మనుషుల మధ్య విభేదాలు ఉంటే పరిష్కారం అవుతాయన్న ధైర్యం ఉండేది. ప్రస్తుతం భూమి మీద లేని మహనీయుల వ్యక్తులు, ప్రాధాన్యత కూడా తగ్గించేలా చేస్తున్నారు. ఎందుకంటే ఇటీవల కాలంలో తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని పలువురు కోరుతున్నారు. అయితే సురవరం సాహితీ వేత్తగా, పత్రిక సంపాదకుడిగా, హక్కుల ఉద్యమకారుడిగా, కమ్యూనిస్టు భావజాల వ్యక్తిగా తమ ప్రాధాన్యతను పెరిగేలా చేయాలని, తెలుగు యూనివర్సిటీ పేరును మార్చి సముచిత స్థానం కల్పించాలని కోరారు.

తెలుగు విశ్వవిద్యాలయం అనేది తెలుగు భాష, సంస్కృతి, కలల అధ్యయనం కోసం.. 1985 డిసెంబర్ 2న ఏర్పాటు చేశారు. అయితే సురవరం కూడా తెలుగు భాష, జర్నలిజం రంగాల్లో ఎనలేని కృషి చేశారు. అందుకే వస్తున్న డిసెంబర్ లో సురవరం పేరు పెడితే ఆయనతో పాటు... తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని చెప్పుకుంటున్నారు. దీనిపై అసెంబ్లీలో కూడా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరికీ సమ్మతమైన విషయమైతేనే.... పేరు పెట్టడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదని తేల్చి చెప్పేశారు. సురవరం పేరు తెలుగు యూనివర్సిటీకి పెట్టాలని సిపిఎం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రతిపాదించారు. దీనికి బిఆర్ఎస్ కూడా మద్దతు ఇచ్చింది.

తెలుగు రాష్ట్రాలకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పుడు పేరు మార్పు అనే ప్రస్తావన మాత్రం రాలేదు కానీ... విభజన చట్టం నైన్ షెడ్యూల్ ప్రకారం., ఇప్పుడు తెలంగాణకే హైదరాబాద్ రాజధాని అయింది. ప్రస్తుతం పొట్టి శ్రీరాములు తో పాటు రాజధాని లో ఉన్న ఇతర వర్సిటీలు కూడా తెలంగాణకు సంబంధించిన అడ్మిషన్లు మాత్రమే తీసుకుంటున్నాయి. దీంతో తెలంగాణ పేరు మార్పుకు ప్రాధాన్యత కనిపిస్తోంది. పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ కి సంబంధించి ఇప్పటికే రాజమండ్రి శ్రీశైలం పీఠాలు ఆంధ్రకు వెళ్లిపోవడంతో వాటి స్థానంలో తెలంగాణకు సంబంధించిన ప్రదేశాల్లో పీఠాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చడం పై తీవ్ర స్థాయిలో విమర్శలు మాత్రం వస్తున్నాయి. అవి కూడా కమ్యూనిస్టుకి గుమ్మం లాంటి ప్రాంతమైన ఖమ్మం మేధావుల నుంచే ఎక్కువగా విమర్శలు వెల్లి వెత్తుతున్నాయి. సురవరం పేరును ప్రాధాన్యత పెంచడం తప్పేమీ కాదని... కాకపోతే రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు అవుతున్న యూనివర్సిటీలకు, విద్యాసంస్థలకు సురవరం పేరు పెట్టినా ప్రాధాన్యత వస్తుందని మేధావులు, విద్యా నిపుణులు అంటున్నారు. ఉమ్మడి ఆంధ్రకు పొట్టి శ్రీరాములు ప్రాధాన్యతగా నిలిచిన వ్యక్తి. సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన వ్యక్తి. ఇప్పటివరకు ఉమ్మడిగా పొట్టి శ్రీరాములు ప్రాధాన్యతను కాపాడుకుంటూనే ఉన్నాం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అయింది కాబట్టి.. నిజామాబాద్ లో ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పేరు మార్చి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టినా ప్రాధాన్యతకు లోటు ఉండదని, పైగా తెలంగాణ అస్తిత్వానికి సమానమైన గౌరవం లభిస్తుందని అభిప్రాయపడుతున్నారు. రెండు రాష్ట్రాల ప్రాముఖ్యత కలిగిన వ్యక్తి పేరును విభజించి... మన రాష్ట్ర వ్యక్తి పేరును ప్రాధాన్యతగా చూడాలనుకుంటే... అది నిజమైన ప్రాధాన్యత కాదు. రెండు రాష్ట్రాల ప్రాధాన్యత గల వ్యక్తి ఐన పొట్టి శ్రీరాములును ఒక రాష్ట్రానికి పరిమితం చేయడం సరైన విధానం కాదని మండిపడుతున్నారు.

ప్రస్తుతం తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడాలంటే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు ను మార్చాల్సిన అవసరం లేదు. కొత్తగా చేపట్టిన విద్యాసంస్థలకు సురవరం పేరు పెడితే ఎలాంటి అభ్యంతరాలు ఉండవు. ఇప్పటికే రాష్ట్రంలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని నాంపల్లి నుంచి బాచుపల్లి కి మార్చడం జరిగింది. సీఎం రేవంత్ కూడా అందరికీ సమ్మతమైతేనే పేరు మార్పుకి సిద్ధమని అనడంలో నిపుణులు విద్యా వంతుల సూచనలు సలహాలు కోసం ఎదురుచూస్తున్నట్లు కనిపిస్తోంది.

అందరి అభిప్రాయాలను ప్రాధాన్యతగా తీసుకోవడం సాధ్యం కాదు కాబట్టి.. రేవంత్ రెడ్డి సరైన ప్రకటన చేయలేరు. ఒకవేళ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి పేరు మార్చి సురవరం పేరు పెట్టినా తెలంగాణ అస్తిత్వానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు ఉండదు. గౌరవం ఉండదు. తెలంగాణ అస్తిత్వంపై పరోక్షంగా దాడి చేయడమే అవుతుంది.

====== పట్ట. హరి ప్రసాద్=====

# తెలంగాణ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్పించాలి

**-తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో రవీందర్ రెడ్డి**



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: తెలంగాణ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్పించి భావితరాలకు అందించాలని బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ రవీందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు చేవ్వ శేషగిరి యాదవ్ నేతృత్వంలో మొగుళ్లపల్లి మండల కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మోరే రవీందర్ రెడ్డి ప్రజలను, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. దేశానికంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే..హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం రజాకార్ల పాలనలో మగ్గింది. తెలంగాణలో నిజాం రజాకర్ల ఆగడాలకు హద్దే లేకుండా పోతుంది. నిజాం రజాకార్లు ఇళ్లలోకి చొరబడి మగవాళ్లను కాల్చి చంపుతూ..ఆడవాళ్లను మానభంగాలు చేస్తూ..బరిబాత బతుకమ్మలను ఆడిస్తూ..వార్తలు రాసిన విలేకర్ల చేతులను నరికేస్తూ..నరకయాతనను చూపిస్తున్న రజాకారులపై తెలంగాణ ప్రజలు తిరగబడేడంతో..నాటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వీరత్వంతో తెలంగాణ విముక్తమైంది. నాటి చరిత్రను తెలంగాణకు రాబోయే పౌరులకు అందించి..తెలంగాణ చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు. విమోచనమా..లేకుంటే ఎంఐఎం పార్టీతో స్నేహమా..? అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చుకోవాలని ఈ సందర్భంగా హితవు పలికారు. లేకుంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని రవీందర్ రెడ్డి హెచ్చరించారు.

# జాతీయ జెండాను ఎగరవేస్తున్న నిజాంసాగర్ తాసిల్దార్ బిక్షపతి

**-గ్రామ గ్రామాల్లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు**

**-మాజీ జెడ్పిటిసి జయ ప్రదీప్**

అక్షర విజేత నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగరవేశారు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకలో మాజీ జెడ్పిటిసి జయ ప్రదీప్ హాజరయ్యారు. తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో నారాయణ కార్యాలయాలు మరియు పలు గ్రామపంచాయతీ వడ్డేపల్లి మల్లూరు జక్కాపూర్ సంగీతం నర్వ మాగి గున్కుల్ బుర్గుల్ మహమ్మద్ నగర్ బంజేపల్లి సుల్తానగర్ కార్యాలయామాలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులకు ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమములో నిజాంసాగర్ మండల మాజీ



జెడ్పిటిసి జై ప్రదీప్ తాసిల్దార్ బిక్షపతి ఎంపీడీవో నారాయణ నిజాంసాగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లికార్జున్ కాంగ్రెస్ నాయకులు రాము సత్యనారాయణ పండరి శేఖర్ నరేష్ రాములు హనుమయ్య సుదర్శన్ మైపాల్ , తదితరులు నాయకులు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి నరేందర్ దామోదర్ దాస్ జన్మదిన వేడుకలు జరిపిన బీజేపీ నాయకులు



అక్షరవిజేత,గాంధారి: గాంధారి మండల కేంద్రం లో మన ప్రియతమానేత ప్రధానమంత్రి నరేందర్ దామోదర్ దాస్ జన్మదిన సందర్భంగా మరియు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మధుసూదన్ అధ్యక్షతన గాంధారి మండలంలో త్రివర్ణ పథకం ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సభ్యులు మోజిరం జహీరాబాద్ పార్లమెంట్ గిరిజన కన్వీనర్ కత్రోత్ రవి బీజేవైఎంజిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గాంధారి మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి బస్సి రాంసింగ్ కోశాధికారి బాలాజీ గౌడ్ బూత్ అధ్యక్షులు సైమల్ సంజీవ్ మరియు భారతీయ జనతా పార్టీ లికార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



అక్షర విజేత మరిపెడ:- మరిపెడ మున్సిపాలిటీ , ఎంపీడీవో,తాసిల్దార్ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగరవేసి ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం అధికారులకు సిబ్బందికి ప్రజా పాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా పాలన దినోత్సవం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష వారి ఆలోచన నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి కి నిదర్శనం అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన విరోచీత పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన మన ప్రాణాలకు రక్షణ లేదని నైజాం ముకలు చాలా రేగి ప్రజల్ని చిత్రహింసలకు గురిచేసే వారన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ,మున్సిపల్ కమిషనర్ ,ఆర్ ఐ ,విఆర్ఓ, బి ఎల్ వో లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోకో రాష్ట్రస్థాయి ఆట పోటీలకు ఎంపిక..

**-మరికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం నాగరత్నమ్మ..**



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ 34వ సబ్ జూనియర్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సెలక్షన్స్ మక్తల్ మండలం జడ్పిహెచ్ఎస్ కర్ని లో తేదీ 13 సెప్టెంబర్ 2024 నుండి 15 సెప్టెంబర్ 2024 వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీలు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ గ్రౌండ్లో జరిగిన అండర్ 14 కోకో రాష్ట్రస్థాయి పోటీలో ఉమ్మడి మహబూబ్నగర్ జట్టు జడ్పిహెచ్ఎస్ మరికల్ కు చెందిన ఏడవ తరగతి విద్యార్థులు డి సుశాంత్ స్వప్న పాల్గొన్నారు బాలుర చెట్టు నల్గొండ కరీంనగర్ నిజాంబాద్ గెలుపొందారు అలాగే బాలికల జట్టు నిజామాబాద్ మెదక్ కరీంనగర్ జట్లపై గెలుపొంది మూడవ స్థానం సాధించారని జెడ్ పి హెచ్ ఎస్ మరికల్ పాఠశాల పిడి వెంకటేష్ జిహెచ్ఎం శ్రీమతి నాగరత్నమ్మ లు స్థానిక పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం నాగరత్నమ్మ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు, ఈ విషయమై గ్రామ పెద్దలు యువకులు పాఠశాల విద్యార్థులు సాధించిన విజయానికి హర్షం వ్యక్తం చేశారు ఇలాంటి పోటీల్లో పాల్గొని మరికల్ పేరును రాష్ట్ర స్థాయిలో వినిపించేలా చేయాలని వారు కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 14 మందికి రూ.21,000/- వేల రూపాయల జరిమానా

**అక్షర విజేత సిద్ధిపేట**సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 14, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం రోజు సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 14 మందికి ? 21,000/-వేల రూపాయల జరిమాన విధించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# విశ్వబ్రాహ్మణ జెండా ఆవిష్కరణ పుల్లోజు సుదర్శన్ చారి



**అక్షర విజేత కొండపాక (కుకునూరుపల్లి)** కుకునూరూపల్లి మండల కేంద్రంలో మంగళవారం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఉమ్మడి కొండపాక మండల అధ్యక్షులు పుల్లోజు సుదర్శన్ చారి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యాలాల నర్సింహ చారి,సంఘం పెద్దలు నెరెళ్ళ నర్సింహ చారి, కొక్కొండ లక్షణ్ , వెంకటేశం,పోలోజు లక్ష్మినర్సయ్య, మెట్రోజు నర్సింహ చారి,చోప్పదండి ఆంజనేయులు, శ్రీశైలం యాలాల ఆంజనేయులు,ఎర్రోజు రాజు ,గాంధారి శ్రీనివాస్, రామదాసు, రమేష్,కొండయ్య, శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు

# పేట ఎమ్మెల్యేకు వినతి పత్రం.



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** ఎస్సీ 57 ఉపకులాల జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేష్ ఆదేశాలతో మంగళవారం నారాయణపేట శాసనసభ్యురాలు అయినటువంటి శ్రీమతి పర్ణిక రెడ్డి, ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎస్సీ కుల గణన చేసిన తర్వాత వర్గీకరణ చేయాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి విన్నవించాలని మన ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు హెూలియ దాసరి రామచంద్రయ్య మరియు జనరల్ సెక్రెటరీ మాల దాసరి నాగరాజు గౌరవాధ్యక్షులు మాదాసి కురువ ఆశప్ప మరియు రాష్ట్ర నాయకులు బండారి మల్లేష్ అందరూ కలిసితదితరులు ద్యవరింటికాటెప్ప. ఉచ్చల గోవర్ధన్ కస్పే వెంకటేష్ దండు లక్ష్మయ్య నారాయణపేట హుస్సేన్ అప్ప జెసిపి ఒగ్గురాజు పేట వెంకటేష్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# గాంధారి లో ప్రజాపాలన దినోత్సవం



**అక్షరవిజేత,గాంధారి:** గాంధారి మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకుని తాసిల్దార్ కార్యాలయం మండల ప్రజా పరిషత్ కార్యాలయం గాంధారి గ్రామ పంచాయతీ కార్యాలయం మరియు వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఎగురవేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్ ,గాంధారి పంచాయతీ కార్యదర్శి నాగరాజు నాయకులు తూర్పు రాజు, పరమేష్, ఆకుల లక్ష్మన్, సంగని బాలయ్య, సంగని బాబా తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడబీ** మరికల్ మండల కేంద్రంలో మంగళవారం యువకమండలి భవనం వద్ద తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణను యువక మండలి అధ్యక్షులు పి.రవి కిరణ్ జెండాను ఆవిష్కరించారు. భారత మాత, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాలతో ఈ సందర్భంగా యువక మండలి అధ్యక్షులు పి.రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి కె.రాఘవేందర్ మాట్లాడుతూ నిజాం కబంధ హస్తాల నుండి హైదరాబాదు సంస్థానం విముక్తి పొందిన రోజును తెలంగాణ విమోచన విలీన దినంగా పాటిస్తారని అన్నారు. భారత దేశ నడిబొడ్డున క్యాన్సర్ కణితిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హెూంమంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నారని అందుకు గాను 1948 సెప్టెంబర్ 13 నుంచి 17 వరకు పోలీస్ చర్య ద్వారా హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందని అన్నారు హైదరాబాదు రాష్ట్రానికి నిజమైన స్వాతంత్రం సెప్టెంబర్ 17 తారీకు అని తెలిపారు. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారని తెలిపారు. ఆ తర్వాత సెప్టెంబరు 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారని ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. ఈ విధంగా హైదరాబాదు రాష్ట్రం ఏర్పడింది. అందుకే సెప్టెంబరు 17 ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారని తెలంగాణ విమోచన దినోత్సవ విశిష్టత మరియు తెలియచేస్తు సర్దార్ వల్లభాయ్ పటేల్ మరియు భరత మాత చిత్రపటాలకు పూజ చేసి జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం బీజేపీ నాయకులు లో తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే

**-బీజేపీ ఆర్ఎస్ఎస్ లకు ఈ పోరాటంతో సంబంధంలేదు**

**-సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్**



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిబీ** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వాముల భూమికోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిందని, తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం తొరూర్ మండలంలో కంటయపాలెం గుర్తురు అమ్మపురం గోపాలగిరి గ్రామాలలో అమరవీరుల స్తూపాల కు పుష్పాంజలి ఘటించి సిపిఎం పార్టీ తొరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ వారోత్సవాలను ముగింపు సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ సిపిఎం తొరూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ లు మాట్లాడుతూ, భూస్వాములు, రజాకార్ల వెట్టిచాకిరీ నీ ఎదిరించి సామాన్య ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ రగిలించిన చైతన్యం తో రైతులు నడిపిన నాటి పోరాటం చారిత్రాత్మకమైన దని అన్నారు. నాటి పోరాటం వల్ల 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని వారికి సందర్భంగా గుర్తు చేశారు. ఈ పోరాటం ద్వారా 3 వేల గ్రామ ల లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటయ్యాయి అని వారు తెలిపారు. ఆ పోరాటంలో,దొడ్డి కొమరయ్య షోయబుల్లాఖాన్, పి.సుందరయ్య,ముగ్ధుమ్ మోహిణుద్దీన్, మల్లు స్వరాజ్యం లాంటి వారు వీరోచిత పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా సామాజిక,కులవివక్ష కు వ్యతిరేకంగా ఆ పోరాటం నేర్పిన అనుభవాలతో నేటి ప్రజలు దేశ సంపదలో సమాన వాటా కొరకు కుల,మతాలకు అతీతంగా,కేంద్ర రాష్ట్ర పాలకులు ఇచ్చిన వాగ్దానాల అమలుకోసం పోరాడాలని సూచించారు. ఆనాటి పోరాటం తో ఏమాత్రం సంబంధం లేని నే టీ బిజేపీ, ఆర్ ఎస్ ఎస్ సంస్థలు ముస్లిం పాలకులకు వ్యతిరేకంగా హిందువులు చేసిన పోరాటంగా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 వతేదీ వరకు వాడవాడలా ఈ వాస్తవాలు చెప్పాలని,ఆనాటి సామాన్య ప్రజలు, కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలను ఈ నాటి యువతకు తెలియజెప్పాలని కోరారు. నాటి పోరాట ఫలితంగానే తెలంగాణలో ఇప్పటికి అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయని అన్నారు కేంద్రంలో బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం నాటి చరిత్రను వక్రీకరిస్తూ రెండు సినిమాలు విడుదల చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి ఎలక్షన్లలో ఓటర్లను దండుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17 చరిత్రలో ఏం జరిగింది దాని ప్రాధాన్యత ఏమిటి ఎందుకు ఇంత వివాదాస్పదమవుతుందో ఇవన్నీ లోతుగా పరిశీలించాలని బిజెపి ఆర్ఎస్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఎండగడుతూనే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 కు వారసులు కమ్యూనిస్టులేనని సాయుధ పోరాటం లక్ష్యాలు ఇంకా నెరవేరలేదని ఆ నెరవేర్చే బాధ్యత ఈ తరం పై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మా సిపిఎం పార్టీ తొరూర్ మండల నాయకులు , డోనక దర్గయ్య, మర్కా సాంబయ్య, గుద్దేటి సాయిమల్లు, ఉమగాని యాకయ్య, కొత్త వెంకట్రెడ్డి శంకరాచారి ధరావత్ యాకన్న సతీష్, ప్రమీల, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిబీ** తెలంగాణ ప్రాంతానికి నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిన సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి,మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డిలతో కలిసి హమ్యా నాయక్ మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగష్టు 15 న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం మరో 13 నెలల పాటు నిజాం నిరంకుశత్వ పాలనలో ఉందని,చివరికి 1948 సెప్టెంబర్ 17న భారత ప్రభుత్వం ఆపరేషన్ పోలో సైనిక చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని,దీంతో సెప్టెంబర్ 17న విమోచన దినంగా పేర్కొంటారని, దీనిని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా ఉత్తర్వులు జారీ చేశాయని,అందుకే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా వేడుకలు నిర్వహించుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ భూసాని రాము,కోఆప్షన్ సభ్యుడు జలీల్, నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి,కందాడి అచ్చిరెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్, గంజి దేవేందర్ రెడ్డి,బిజ్జాల ప్రసాద్,కిషన్ యాదవ్,బిక్షం గౌడ్,ధర్మారపు మహేందర్, రామ్ రెడ్డి,అలువాల సోమయ్య,వెంకట్ రెడ్డి, వెంకన్న యాదవ్, బండారి వెంకన్న,వెన్నం సోమిరెడ్డి, దేవేందర్ రాజు,తండా రవి యాదవ్,మహేష్ యాదవ్,బుచ్చి రాములు,శీలం హరిత,వెలుగు మహేశ్వరి,రామచంద్రు,నరేందర్, సురేందర్ నాయక్,రమేష్ నాయక్, బుచ్చమ్మ,అండమ్మ తదితరులు పాల్గొన్నారు.

......

# స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



## -ఎంపీడీవో నర్సింగరావు.

**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి** అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తొర్రూరు ఎంపీడీవో నర్సింగరావు అన్నారు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలలో భాగంగా నేడు నాంచారి మడూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో నర్సింగరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర ప్రజా పరిపాలన దినోత్సవం మొదలుకొని,అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని వారు తెలిపారు.గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలను తొలగించడం, మురుగు కాలువలను శుభ్రం చేస్తూ,దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ దోమల మందులను పిచికారి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం అక్టోబర్ రెండు వరకు కొనసాగించాలని అందుకు అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది సహకరించి విజయవంతం చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ పూర్ణచందర్, ఏపీఓ మధు, పంచాయతీ కార్యదర్శి బానోత్ సతీష్,ఫీల్డ్ అసిస్టెంట్ బంగారి రాము, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు.



**అక్షర విజేత బోనకల్ :** తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఆధ్వర్యంలో మంగళవారం మండల అధ్యక్షుడు రావుట్ల వెంకటాచారి,ప్రధాన కార్యదర్శి తాటికొండ విశాజ్ఞాచారి అధ్యక్షతన విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఊరేగింపుగా విశ్వకర్మ చిత్రపటంతో వారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు రావట్ల వెంకటాచారి జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది.రావుట్ల వెంకట చారి,గుగ్గిళ్ళ మాధవాచారి దంపతుల పీటల మీద కూర్చోగా మండల పురోహితులు మేడిపల్లి రామకోట చారి, వజ్రాల రాధాకృష్ణమాచారి విశ్వకర్మ భగవాన్ కి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమం నకు ముఖ్య అతిదులుగా జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణచారి,జిల్లా కార్యదర్శి పంతంగి శ్రీనివాసచారి, మండల గౌరవ అధ్యక్షులు సంఘ సీనియర్ సభ్యులు కొండపర్తి వీరభద్రచారి, రెండవ మండల గౌరవ అధ్యక్షులు చిట్యాల రాజయ్యాచారి, మండల సహాయ కార్యదర్శి రావుట్ల లక్ష్మీనారాయణ చారి, రెండవ మండల సహాయ కార్యదర్శి చిట్టోజు కృష్ణామాచారి, మండల ప్రచార కార్యదర్శి బంగారు. అప్పలచారి, మండల కోశాధికారి నంచర్ల బ్రహ్మం (చంటి ) మండల కమిటీ సభ్యులు చిట్టున్నోజు. సతీష్, బంగారు. రామాచారి, నాగేశ్వరచారి, తాటికొండ పుల్లాచారి, కోటేశ్వరాచారి, వెలది రామాచారి, తాటికొండ వెంకటేశ్వర్లు చారి, రావుట్ల బ్రహ్మోచారి, పంతంగి భద్రయ్యాచారి, ఉల్లి లక్ష్మీనారాయణచారి, మోడేపల్లి శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు

# గంగమ్మ ఒడికి చేరనున్న రాజీవ్ గృహకల్ప వినాయకుడు



**-11 రోజులు నిత్య పూజలు అందుకున్న వినాయకుడు**

**-20వ వార్డు కౌన్సిలర్ జైదుపల్లి మురళి**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** 11 రోజుల పాటు గణనాథుడు నిత్య పూజలు అందుకున్నాడని 20వ వార్డు కౌన్సిలర్ జైదుపల్లి మురళి అన్నారు. భక్తులు భక్తి ప్రపత్తులతో ఆరాధించి మొక్కులు చెల్లించుకున్నారని కౌన్సిలర్ స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 20వ వార్డుకు చెందిన రాజీవ్ గృహకల్పలో రాజీవ్ గృహకల్ప యువ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వినాయక చతుర్థి రోజు ప్రతిష్ఠించిన లంబోదరున్ని వార్డు కౌన్సిలర్ జైదుపల్లి మురళి సౌజన్యంతో గంగమ్మ ఒడికి చేర్చారు. అంతకు ముందు వినాయకునికి వేదార్చకులు పూజా కైంకర్యాలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం అతి సుందరంగా అలంకరించిన రథంపై వినాయకున్ని ఆశీనులు చేశారు. గణపతి బప్పా మోరియా అంటూ భక్తులు నినాదాలు చేశారు. గణపతి నిమజ్జనం శోభాయాత్రలో యువకులు, చిన్నారులు డప్పు వాయిద్యాలకు అనుగుణంగా నృత్యం చేశారు. డిజే పాటలు శ్రోతలను ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. నిమజ్జన శోభాయాత్రను మల్లొచ్చే ఏడాది వరకు తీపి గుర్తుగా ఉండేటట్లు కౌన్సిలర్ జైదుపల్లి మురళి ఏర్పాట్లు చేయడం పలువురి మన్ననలు పొందారు. లడ్డు వేలం పాటలో ఒక కేజీ లడ్డూను అవసర కిరణ్ కుమార్ 11, 111 రూపాయలకు, రెండు కేజీల లడ్డును భరత్ కుమార్ 17, 001 రూపాయికి, మూడు కేజీల లడ్డును కవిరాజు 25వేల రూపాయలకు, ఐదు కేజీల లడ్డును మాల సందీప్ చిన్న టీం సభ్యులు 38 వేల రూపాయలకు 11 కేజీల లడ్డును మోహన్ ముదిరాజ్ 70 వేల ఐదు వందల రూపాయలకు కలశాన్ని పల్లె అనంతయ్య 41 వేల రూపాయలకు వేలం పాటలో పాల్గొని దక్కించుకున్నారు.

# టేకులగూడెం లో డ్రోన్ తో వరి పొలం లో మందు స్ప్రయింగ్



**అక్షర విజేత వాజేడు** ములుగు జిల్లా వాజేడు మండలంలోని టేకులగూడెం డ్రోన్ తో వరి పొలంలో మందు పిచికారి

నానో ఇఫ్కో యూరియా ఫెర్టి లైజర్ కంపెనీ వారు డ్రోన్ లను రైతుల పరిస్థితిని ఎరిగి మారుమూల ప్రాంతాల్లో రైతులకు సులువైన పద్ధతిలో డ్రోన్ ద్వారా మందును స్ప్రే చేయడం సులువైన పద్ధతి అభివర్ణించారు. చంద్రుపట్ల గ్రామానికి చెందిన శ్రీరామ ఫెర్టిలేజర్ షాప్ యజమాని గొర్లపల్లి రాంబాబు రైతులకు వారి పంట పొలాల్లో ఉపయోగ పడే విధంగా ఈ డ్రోన్ ను రైతులకు అందుబాటులో తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా టేకులగూడెం గ్రామం లో యాలం రాంబాబు అనే రైతు పొలం లో వరి పొలములో మందును స్ప్రే చేయడం అద్భుతంగా కనబడింది. ఈ సందర్భంగా

డ్రోన్ ఆపరేటర్ గొర్లపల్లి నవీన్ మాట్లాడుతూ నానో ఇఫ్కో యూరియా ఫెర్టిలేజర్ కంపనీ వారు సబ్సిడీ ద్వారా డ్రోన్ అందించి దానిని అపరేట్ చేసే ట్రైనింగ్ చెన్నై లో ఇచ్చిరని అన్నారు.రైతులు పొలం నీళ్లలో లో దిగి మందు కొట్టే పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉంటుంది కాబట్టి లేటెస్ట్ టెక్నాలజీ ద్వారా డ్రోన్ తో మందుకొట్టుకోవడం వల్ల డబ్బులు కూడా అద సమయం ఆదా అవుతుందని అన్నారు.పొలం లో మందు కొడితే ఎకరాకు సబ్సిడీ మీద 300 /- రూపాయలు చార్జీ అవుతాయనీ వారు తెలియజేయడం జరిగింది.టేకులగూడెం గ్రామం లో ఉన్న రైతు యాలం రాంబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ పొలం లో డ్రోన్ ద్వారా మందు స్ప్రే చేయడం వలన పొలం లో డ్రోన్ ద్వారా పూర్తిగా మందు వరి మొదలులోకి వెళుతుంది అలాగే కూలీ ఖర్చులు తగ్గాయి అలాగే సమయం కూడా అదా అయ్యిందన్నారు ఈ క్లిష్ట మైన పరిస్థితుల్లో మందు కొట్టడానికి కూలీలు దొరకని పరిస్థితి కాబట్టి డ్రోన్ తో మందు కొట్టడం సులభతరంగా అనుందన్నారు.ఈ విధంగా ప్రతి ఒక్కరూ ఈ సందర్భంగా ఆపరేటర్ గొర్లపల్లి నవీన్,రైతు యాలం రాంబాబు,రిపోర్టర్ గట్టీపల్లి తిమోతీ పాల్గొన్నారు..

# నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా వినతమ్మ ఎన్నిక



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం సోమవారం నారాయణపేట పట్టణంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. నూతన నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మరికల్ మండల కేంద్రానికి చెందిన మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గౌని వినతమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మరికల్ పట్టణంలో గౌని వినతమ్మని జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెలగంది వీరన్న శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్ల రాజు, ఎల్.రాములు పోలేమోని రామకృష్ణ, అంజిరెడ్డి, జంగిడి రాజు, సీమ శివకుమార్, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

**-మరో వంద మందికి విద్యార్థులకు హామీ -కిరణ్ కుమార్ చారి**



**అక్షర విజేత కొండపాక (కుకునూరుపల్లి)** కుకునూరుపల్లి మండల పరిధిలోని మంగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగోల్ గ్రామ మాజీ సర్పంచ్ పుల్లోజు కిరణ్ కుమార్ చారి విద్యార్థులకు మంగళవారం క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థులకు కూడా క్రీడా దుస్తులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మహిళను పట్టుకున మొగుళ్ళపల్లి పోలీసులు



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** ములుగు జిల్లాఘనపూర్ గ్రామానికి చెందిన దాగాల వరక భర్త సమ్మయ్య వయసు70 సంవత్సరాలు కులము ముదిరాజ్ గుర్తు తెలియని మహిళ మొగుళ్లపల్లి మండలంలోని వేములపల్లి గ్రామంలో కనపడగా నిన్న డ్యూటీ లో భాగంగా వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గుండేటి సుధాకర్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ విజయ్ కుమార్, మరియు సారంగపాణి డ్యూటీ నిర్వహిస్తుండగా వారికి ఆమె కనబడడం జరిగింది చుట్టుపక్కల వారిని ప్రశ్నించగా ఆమెది ఈ ఊరు కాదు ఆమె ఎక్కడి నుంచో వచ్చిందని పోలీసు సిబ్బందికి చెప్పగా వారు ఆమెను ప్రశ్నించగా ఆమె పూర్తి వివరాలు పోలీసు సిబ్బందికి చెప్పగా ఎస్సై అశోక్ ఆదేశాల మేరకు ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి పిలిపించి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి వారి కుమారుడైన డాగాల రవి తండ్రి సమ్మయ్య వారి కోడలుకు ఆమెను అప్పజెప్పడం జరిగింది ఆమెను కుటుంబ సభ్యులకు అప్పజెప్పినందుకు మండల ప్రజలు పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పి హెచ్ సి లో జెండా ఎగురవేత



**అక్షర విజేత రాజోలి:** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు జెండా ను ఎగురవేశారు. ఈ కార్యక్రమం లో టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్, రామకృష్ణ, రంజిత్ కుమార్, ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ పిసరి సతీష్ రెడ్డి



**అక్షరవిజేత,షాబాద్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో షాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది, కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్,యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కూతురు మహేందర్, బీజేపీ సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి,మండల యువ మోర్చా ఉపాధ్యక్షుడు హరికృష్ణ, నాయకులు నవీన్,మల్లేష్,నర్సిములు,బాలరాజు లు పాల్గొన్నారు

## అభయ ఆంజనేయ ఆలయ ధర్మకర్త మెంగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో

**-చిన్నారులకు టిఫిన్ బాక్సులు అందజేత**



**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని మాగి గ్రామంలో ముత్యాల పోచమ్మ గణేష్ మండలి మరియు హనుమాన్ మందిర్ చిన్నారులకు టిఫిన్ బాక్సులు అందజేయడం జరిగింది సెప్టెంబర్ 7వ తేదీ నుంచి మొదలుపెట్టిన గణపతికి రోజు ప్రతినిత్యం కష్టపడి చిన్నారులు పూలు పూలదండలతో అలంకరించడంతో ఈ విషయం తెలుసుకున్న అభయ ఆంజనేయ వ్యవస్థాపకులు శ్రీనివాస్ చిన్నారులకు టిఫిన్ బాక్సులు అందజేయడం జరిగింది 17వ తేదీ వరకు చిన్నారులు చాలా కష్టపడి పూల దండలను తీసుకువచ్చి గణనాధులకు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జై ప్రదీప్ అభయ ఆంజనేయ వ్యవస్థాపకుడు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందరి సత్యనారాయణ శేఖర్ నరేష్ శ్రీనివాస్ తుకారం దత్తు శ్రీకాంత్ భక్తులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## నాగార్జున కాలనీ లో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**అక్షర విజేత మందమర్రి** పట్టణంలోని నాగార్జున కాలనీలో మంగళవారం వినాయక నిమజ్జనం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు అన్నప్రసాదాలను భక్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మహిళలు అత్యంత భద్రతలతో అన్న ప్రసాదాలను వడ్డించి తమ భక్తిని చాటుకున్నారు.

## అయిజ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



**అక్షర విజేత అయిజ** అలంపూర్ నియోజకవర్గంలో జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల నూతనంగా ఎన్నికైన అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డెప్ప ను వైస్ చైర్మన్ పచ్చర్ల కుమారు ను మరియు డైరెక్టర్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిజ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తనూర్ జయన్న ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించి స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు.

## సెప్టెంబర్ 17 ఘనంగా విమోచన దినోత్సవ జాతీయ పతాక రెపరెపలు



**అక్షర విజేత నర్సింహులపేట** మండల కేంద్రంలో సెప్టెంబర్ 17తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు ప్రభుత్వ కార్యాలయలలో జాతీయపతాకవిష్కరణలు చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో సిహెచ్.నాగరాజు, మండల పరిషత్ కార్యాలయంలో మాధవి, పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.సురేష్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సంపెట రాము, నర్సింహులపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ కిన్నర యాకయ్య,ఇందిరా క్రాంతి కార్యాలయంలో వీరన్న జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తాహాశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 నాడు జరిగిన సంఘటనలు గుర్తు చేస్తూ నిజం ప్రభుత్వం,రజాకారుల యొక్క దురాగాతాలను వికృత చేష్టలకు ఎదురొడ్డి,రైతాంగ సాయుధ పోరాటాలు చేసిన రావి నారాయణరెడ్డి, వీరనారి చాకలి ఐలమ్మ,దొడ్డి కొమరయ్య, సోయాబుల్లాఖాన్ పోరాట పటిమలను కొనియాడారు అదేవిధంగా, భారత యూనియన్ సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో జరిపిన సైనిక చర్యలను,నిజం ప్రభుత్వం పైన ఆపరేషన్ పోలో జరిగిన విధానాన్నివివరించారు.. అనంతరం, సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో మొక్కలు నాటి స్వచ్ఛ ధనం,పచ్చధనం మరియు వాతావరణ సమతుల్యత గురించి వివరించారు, మొక్కలు నాటి కార్యక్రమంలో ఎం.పీ.ఓ, కిన్నర యాకయ్య, నర్సింహులపేట పంచాయతీ కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు కారోబార్ బేతమల్ల రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది,మరియు ఎం. ఎన్. ఆర్.ఈ.జీ.ఎస్.టి.ఏ.సావిత్రి, ఫీల్డ్ అసిస్టెంట్ తూడి. మాణిక్యం మరియు ఐ.కె. పి ఏ.పీ.ఎం వీరన్న,సిసి భీముడు,అకౌంటెంట్ డి.మధు సి.ఎ. దాసరోజు సునీత, అంగన్వాడి టీచర్స్ సమ్మెటలలిత, వేముల శ్రావణి, బేతమల్ల సుహాసిని, ఆశ కార్యకర్తలు వెంకటలక్ష్మి, జ్యోతి హాస్టల్ కుక్కు శ్రీను,మొదలగువారు పాల్గొన్నారు. కొసమెరుపు ఏమిటంటే ఈ కార్యక్రమం బాలుర వసతి గృహ ఆవరణలో జరుగుతున్నప్పటికీ సంబంధిత హాస్టల్ వార్డెన్ లేకపోవడం పలు విమర్శలకు తావిస్తుందని పేర్కొన్నారు.

## మందమర్రి నుండి తరలిన కాంగ్రెస్ నాయకులు

## రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణస్వీకారం



**అక్షర విజేత మందమర్రి** రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి తరలి వెళ్ళిన మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకులు. చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఆదివారం రోజున పిసిసి అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్ నీ కలిశారు.వారి వెంట గన్ పార్కుకు వెళ్లి అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి ర్యాలీగా గాంధీభవన్ లో ప్రమాణస్వీకార మహోత్సవానికి వెళ్లడం జరిగింది. ఒక బీసీ సామాజిక కాంగ్రెస్ పార్టీ నాయకుడినీ రాష్ట్ర అధ్యక్ష పదవికి మహేష్ కుమార్ గౌడ్ ను నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, సేవాదల్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయ్ శ్రీధర్ నిజాం రాజు రమేష శ్రీనివాస్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత/పిట్లం** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17న జాతీయ పతాక ఆవిష్కరణ గౌరారం గ్రామ పంచాయతీ కార్యదర్శి బి లక్ష్మణ్ ఆవిష్కరించారు. తెలంగాణ విమోచన ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోనీ గౌరారం గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను పంచాయతీ కార్యదర్శి బి లక్ష్మణ్ భారత మాత, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు చేసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం కబంధ హస్తాల నుండి హైదరాబాదు సంస్థానం విముక్తి పొందిన రోజును తెలంగాణ విమోచన విలీన దినంగా పాటిస్తారని అన్నారు. భారత దేశ నడిబొడ్డున క్యాన్సర్ కణితిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హెూంమంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నారని అందుకు గాను 1948 సెప్టెంబర్ 13 నుంచి 17 వరకు పోలీస్ చర్య ద్వారా హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందని అన్నారు హైదరాబాదు రాష్ట్రానికి నిజమైన స్వాతంత్రం సెప్టెంబర్ 17 తారీకు అని తెలిపారు. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారని తెలిపారు. ఆ తర్వాత సెప్టెంబరు 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారని ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. ఈ విధంగా హైదరాబాదు రాష్ట్రం ఏర్పడింది. అందుకే సెప్టెంబరు 17 ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారని తెలంగాణ విమోచన దినోత్సవ విశిష్టత మరియు తెలియచేస్తు సర్దార్ వల్లభాయ్ పటేల్ మరియు భరత మాత చిత్రపటాలకు పూజ చేసి జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ కార్యదర్శి బి లక్ష్మణ్ గ్రామ పెద్దలు హనుమంతరావు పటేల్ మాజీ సర్పంచ్ అనసూయ శంకర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూపాల శంకర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గుప్తా బిఆర్ఎస్ నాయకులు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ జన్మదినం సందర్భంగా రోగులకు బ్రెడ్లు పంపిణీ



**అక్షర విజేత, రాయపోల్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినమును పురస్కరించుకొని మంగళవారం బీజేపీ నాయకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. అంతకుముందు పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. మండల బీజేపీ అధ్యక్షులు రాజాగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్‌రెడ్డి, నాయకులు నీల స్వామి, కొత్తపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గంగమ్మ ఒడికి గణనాథుడు



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం కార్యక్రమం జరిగింది, విఘ్నేశ్వరుని మండపంలో నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు,హుండీ,పండ్లు దక్కించుకున్న భక్తులకు విఘ్నాలు తొలగి గణనాధుని ఆశీస్సులతో చేసే ప్రతి వ్యాపారంలోను మంచి లాభాలు కలిగి కుటుంబ సభ్యులందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలన్నారు.మరిపెడ మున్సిపాలిటీ లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వరంలోని గణనాథుడికి ప్రత్యేక గుర్తింపు అనేది ఉంటుంది.అలాగే అన్నదానం నిర్వహణ కూడా ఎంతో హోట్టహాసంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు.గణేష్ నవరాత్రు లలో యువకులు,పిల్లలు,పెద్దలు గణనాధుని పై భక్తితో పూజా కార్యక్రమాలు నిర్వహించారు,మహిళా భక్తులు కుంకుమ పూజ నిర్వహించడం తో పాటు ప్రతిరోజూ పూజ కార్యక్రమం లో ప్రత్యేక భక్తి శ్రద్ధలతో చూపించారు.డప్పు వాయిద్యాలతో,ఆటపాటలతో నృత్యాల నడుమ గణనాధున్ని భక్తి శ్రద్ధలతో మళ్లీ రా గణనాథుడా అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేవరశెట్టి గణేష్,భయ్యా మహేష్,అక్కినపల్లి భాస్కర్,దేవరశెట్టి ఉమేష్,తోట రవి కిరణ్,ఉప్పల రమేష్,ఓడపెల్లి ఉపేందర్,భయ్యా రవి,ఉప్పల మధు, భయ్యా శ్రీను,ఉప్పల వెంకన్న,కర్ణకర్,నరేష్ రెడ్డి,ఉప్పల సత్యం,రాములు, మహిళలు భయ్యా నిర్మల,వెంకటమ్మ,దేవరశెట్టి పద్మ,మంగమ్మ,శైలజా, రేణుక,ఉప్పల సంతోష,మహేశ్వరి,ఉప్పల రేణుక,అక్కినపల్లి నాగమ్మ,సునీత,కావ్య,ప్రియాంక,ఉషా,త్రివేణి,జ్యోష్న,రమ,పిల్లలు,పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వీళ్ల విగ్రహాలు మా తెలంగాణకు ఎందుకు ముత్తాత నెహ్రూ

## -పచ్చని తెలంగాణను బలవంతంగా ఆంధ్రాలో విలీనం చేసి ఆగం చేసిండు



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** నాయనమ్మ ఇందిరాగాంధీ 1969 తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేసింది అమాయక విద్యార్థుల ఆత్మ బలిదానాలకు కారణం అయింది .తండ్రి రాజీవ్ గాంధీ .ఆ తరువాత తాను ప్రధానిగా ఉండి రాష్ట్రం ఇచ్చే అవకాశం ఉన్నా కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశాడుల్లి సోనియా గాంధీ తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే తెలంగాణ ఇస్తామని చెప్పి ఏకంగా రాష్ట్రపతి ప్రసంగంలో కూడా చేర్చి మాట తప్పింది...2009 డిసెంబర్ 9 ప్రకటన చేసి మళ్ళీ వెనక్కి తగ్గి వందల మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలకు కారణం అయింది ...ఆఖరికి కెసిఆర్ గారు ఉద్యమం చేసి మెడలు వంచితే కానీ రాష్ట్రం సిద్ధించలేదు కొడుకు రాహుల్ గాంధీ 2023 డిసెంబర్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇచ్చిన మాటలను తప్పి పచ్చని రాష్ట్రాన్ని నేడు ఆగం చేసి పోయిండు...నాటి నుండి నేటి వరకు మళ్ళీ రాష్ట్రం వైపు కన్నెత్తి కూడా చూడ లేదు ఇలాంటి ద్రోహుల విగ్రహాలు రాష్ట్రానికి అవసరమా

వీళ్ళను బలవంతంగా మన మీద రుద్దాలని చూస్తున్న నేతలు మనకు అవసరమా తెలంగాణ ఆలోచించు.

# వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు ఆల్బడజోల్ మింగించాలి : డాక్టర్ దుర్గ భవాని



**గోపాలపురం మండలం అక్షర విజేత,** ఒక సంవత్సరం నుండి 19 వ సంవత్సరం వరకు అల్బెడు జోన్ మాత్రలు సద్వినియోగం చేసుకోవాలని హుక్కంపేట పీహెచ్సీ డాక్టర్ బి. వి. వి. దుర్గ భవాని సూచించారు. మంగళవారం మండలంలోని హుక్కంపేట పీహెచ్ పరిధిలో, అంగన్వాడి జిల్లా పరిషత్ ప్రైవేట్ పాఠశాలలు హై స్కూలులో నులిపురుగుల దినోత్స వం సందర్భంగా ఆల్బెడ జోల్ మాత్రలు పంపిణీ చేశారు. పీహెచ్ పరిధిలో 5,323 పిల్లలు ఉండగా, 5,056 పిల్లలకు ఆల్బెడ జోల్ మాత్రలు వేసినట్లు తెలిపారు. హుకుంపేట పిహెచ్సి పరిధిలో పాఠశాలలో 27 జూనియర్ కళాశాల ఒకటి, అంగన్వాడి కేంద్రాల 32, ఈనెల 25వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడినని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిట్యాల లో ప్రధానోపాధ్యాయులు శ్రీపాద లక్ష్మీ నరసింహ శాస్త్రి అధ్యక్షుడు, కమ్యూనిటీ హాల్ ఆఫీసర్ హ రిషి ని, బి, గంగా భవాని, జాతీయ నల్లిపురుగుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆల్ బెడ్ జోల్ , టాబ్లెట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుర్ర ఆంజనేయులు, ఈ శ్యాంసుందర్, పి కన్నమ్మ, ఎం మహాలక్ష్మి, ఆశా వర్కర్ సునీత, రమ్య, సిఆర్పి కొయ్య నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జటప్రోల్ లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

## -80 కోట్ల రూపాయలతో సమీకృత గురుకుల పాఠశాల,



**అక్షర విజేత / పెంట్లవెల్లి** గురుకుల పాఠశాల(ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్)ను జటప్రోల్ లో నెలకొల్పనున్నట్లు,విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య, వసతి అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేసి పేద బిడ్డలకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు ఆహ్లాదకరమైన వాతావరణంలో కృష్ణా నది ఒడ్డున ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం,రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ సమీకృత పాఠశాలలను నిర్మించినట్లు తెలిపారు జటప్రోలు గ్రామంలో స్కూల్ ను ఏర్పాటు చేయనున్నట్లు దానికి కావాల్సిన ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తో కలిసి మంత్రి జూపల్లి పరిశీలన చేశారు జటప్రోలు రైతు వేదికల వద్ద అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం సుమారు 80 కోట్ల రూపాయలతో 4000 మంది విద్యార్థులు చదువుకునే విధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను 147 సర్వే నంబర్లు లో 20 ఎకరాల్లో నిర్మించనున్నామని,ఒకే ప్రాంతంలో వేర్వేరుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ గురుకుల పాఠశాలలను ఒకేచోట నిర్మిస్తామన్నారు,ఇందులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సౌకర్యాలతో పాటు,విద్య అందిస్తామని విద్యార్థులకు స్నేహభావం పెంపొందేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో పేద విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ తమ గ్రామానికి రావడం తో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీవో నాగరాజ్ పెంట్లవెల్లి తాసిల్దార్ జయంతి రెవిన్యూ సిబ్బంది డీఎస్పీ శ్రీనివాస సీఐ మహేష్ పోలీస్ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు ఎక్స్ ఎంపీపీ గోవింద గౌడ్ వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.నరేష్ యాదవ్. నాగిరెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి



**అక్షర విజేత రాజోలి:** కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ సర్పంచ్ సంజన్న (70) అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. రాజకీయ పరిణామాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుండి గ్రామ సర్పంచ్ గా 2004 గెలుపొంది, గ్రామభివృద్ధి పనులు చేపట్టారని గ్రామస్తులు తెలిపారు. అనంతరం విషయం తెలుసు కున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ చరవాణిలో మాట్లాడి అంత్యక్రియలకు ఆర్థిక సాయాన్ని అంద జేస్తానని సంజన్న మృతి తమను ఎంతగానో కలిచి వేసిందని సంతాపం వ్యక్తం చేశారు. మృతుడు సంజన్న దహన సంస్కరణలు రేపు స్వగ్రామమైన తూర్పు గార్లపాడులో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఘనంగా విశ్వకర్మ శ్రీ భగవాన్ జయంతి వేడుకలు



**అక్షర విజేత నర్సింహులపేట** సమస్త హస్తకళల రూపశిల్పి శ్రీ విశ్వకర్మ భగవాన్ అని నర్సింహులపేట విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు దాసరోజు దక్షిణామూర్తి అన్నారు.మంగళవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో జెండాను ఆవిష్కరించి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మండల అధ్యక్షుడు దాసరోజు పద్మాచారి మాట్లాడుతూ విశ్వకర్మ భగవాన్ సకలకళ ఆదిదేవుడని,వివిధ రకాల సువర్ణ అభరణాలు మరియు పనిముట్లను సృష్టించి ఇచ్చిన రూపశిల్పి విశ్వకర్మ భగవానుడు అని పేర్కొన్నారు.పనిచేసే వారందరికీ విశ్వకర్మ ఆదర్శ దైవం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు దాసరోజు రామాచారి,ప్రధాన కార్యదర్శి నాగేశ్వర చారి,బ్రహ్మం,వెంకటేశ్వర్లు శ్రీనివాస్,రవి,రాజు,నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# 9 వ వార్డ్ లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** సూర్యాపేట జిల్లా కేంద్రం లో గల స్థానిక 9వ వార్డ్ లోనీ అంగన్వాడి కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనం గా జరిగింది.

ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ వార్డ్ కౌన్సిలర్ అన్నపూర్ణ చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ ఇప్పుడు తెలంగాణ లో ప్రజా పాలన నడుస్తుంది అని, సారధ్యంలో సూర్యాపేట నియోజకవర్గం మార్పు చెందబోతుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్ ప్రభావతి శంకర్ రావు విజయలక్ష్మి పద్మ జానకి రాములు శైలజ అంగన్వాడి ఆయాలు ఎల్ రాణి తదితరులు పాల్గొన్నారు.

# కాయతి తండాలో గణపతి లడ్డు 51000



**అక్షరవిజేత,గాంధారి:** గాంధారి మండలంలోని ఖైదీ తండా గ్రామపంచాయతీ లో శ్రీ జగన్నాథ్ యూత్ గణేష్ లడ్డు 51000 కి పలికింది. ఈ లడ్డును మంజ బద్రిలాల్ కైవసం చేసుకున్నారు

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా



**అక్షయ విజేత సూర్యాపేట్ ప్రతినిధి** పురపాలక సంఘము, సూర్యాపేటనందు జాతీయ జెండాను మున్సిపల్ ఛైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ పతాక ఆవిష్కరణ చేశారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్,మాజీ శాశన సభ్యులు దోసపాటి గోపాల్,కౌన్సిలర్ ఎడ్ల గంగా భవాని,ఇ.ఇ. కిరణ్ కుమార్,సవరాల సత్యనారా యణ, సుంకరి రమేష్,తపేట్ల శ్రీరాములు, ఏడు కొండలు,ఆర్వో కళ్యాణి , మున్సిపల్ సిబ్బంది సీనియర్ అస్సిటెంట్లు రామారావు, నాగయ్య, ఎస్.మాధవి, జూనియర్ అస్సిటెంట్లు ఎండి. గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్,ఇండ్ల మనోజ్, యాదగిరి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# పెద్ద ఎక్లరా గ్రామం లో 'తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం'



**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా జుక్కల్ మద్నూర్ మండలం పెద్ద ఎక్లరా గ్రామంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ను గ్రామ పంచాయితీ కార్యదర్శి కృష్ణ వేణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో సోసైటీ ఛైర్మన్ శ్రీనివాస్ పటేల్ వాళ్లంకే ప్రహలద్ సీనియర్ నాయకులు హన్మంత్ రావ్ దేశాయ్ ముగుడే వార్ బస్వంత్ రావ్ మరియు పండిత్ రావ్ పటేల్ శ్రీనివాస్ మెరిగేవార్ మరియు గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కుక్కల జనన నియంత్రణకు అన్ని చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** జిల్లాలో కుక్కల జనన నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పశుసంవర్ధక శాఖ అధికారులతో కుక్కల జనన నియంత్రణపై చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో కుక్క కాటుతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారని, కుక్కల బెడదతో ప్రజలు ఎంతగానో భయభ్రాంతులకు గురవుతున్నా రన్నారు. కుక్కల ఉత్పత్తిని తగ్గించే దిశగా జిల్లాలో జంతు జన నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేసి కుక్కలకు సంతానోత్పత్తి జరగకుండా ఆపరేషన్ నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆపరేషన్లకు సంబంధించి టేబుల్స్, లైట్లు సమకూర్చుకోవడంతోపాటు ఆపరేషన్ థియేటర్లో ఏసి ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాల పెద్ద మొత్తంలో కుక్కలను పట్టుకొని జంతు జనన నియంత్రణ కేంద్రాలకు తరలించాలని ఆయన తెలిపారు. రెండు రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసి సెప్టెంబర్ 20 తేదీ నుండి సంతానోత్పత్తి నిరోధక శస్త్ర చికిత్సలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆపరేషన్లకు కావలసిన పరికరాలను, ఇంజక్షన్లు, మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. జూమ్ మీటింగ్ లో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డివిహెచ్ఓ సదానందం, తాండూర్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ లు ఉన్నారు.

# రోగులకు మెరుగైన సేవలు అందించి జనరల్ ఆసుపత్రికి మంచి పేరు తీసుకుని రావాలి

**-రోగులతో మార్యాదగా మాట్లడాలి... మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి**

**-సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన సూపరెండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి**



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జనరల్ ఆసుపత్రి నందు ఆమె జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, సెక్యూరిటీ ఇతర సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ హింసకు తావులేకుండా పనిచేయాలని, మహిళారోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నేటి యువత ఆల్కహాల్, డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని, వారికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రిహాబిలిటేషన్ సెంటర్ లలో మంచి కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు. జనరల్ ఆసుపత్రి నందు సిబ్బంది కొరత లేదని, అవుట్ సోర్సింగ్ శానిటరీ సక్రమంగా పనిచేసి ఆసుపత్రిని పరిశుభ్రంగా వుంచాలని అన్నారు. వైద్యం కోసం వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా మాట్లాడాలని మెరుగైన సేవలు అందించాలని అన్నారు. సిబ్బంది ఆసుపత్రి కి మూలస్థంభాలని, వారు సక్రమంగా పనిచేస్తేనే ఆసుపత్రి కి మంచి పేరు వస్తుందని అన్నారు.

ఆసుపత్రి నిర్వహణ లో రెసిడెంట్ డాక్టర్ లు ముఖ్య పాత్ర పోషించాలని, వారికి గవర్నర్ కు వున్న అధికారాలు వున్నాయని అన్నారు. ప్రతి వార్డులో కూడ అక్కడి సిబ్బంది భాద్యత తీసుకుని పనిచేస్తే ఎటువంటి ఫిర్యాదులు రావని అన్నారు. ఆసుపత్రి కి గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేదలు వస్తారని వారికి మంచి చికిత్స ఇవ్వడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతా పనిచేయాలని, ప్రతి ఒక్కరూ తమ హక్కులతో పాటుగా విధి నిర్వహణ పట్ల కూడ శ్రద్ద వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ హెచ్ వొడి డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రామకృష్ణ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ ప్రశాంతి ఆర్ ఎమ్, డాక్టర్ రమేష్ ఆప్తమాలజిస్ట్, డాక్టర్ గురురాజ్ జనరల్ మెడిసిన్, డాక్టర్ యశ్వంత్ డెంటల్ సర్జన్, డాక్టర్ జనార్ధన్ ఆర్ ఎమ్ వొ, డాక్టర్ హరికుమార్ ఎవొ, నర్సింగ్ స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ హాజరయ్యారు. బాన్సువాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాలు

మరియు ఆర్డీఓ కార్యాలయామాలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులకు ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ , కామారెడ్డి జిల్లా మైనారిటి చైర్మన్ ఖలేక్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బిన్ మోసీన్ , సొసైటీ చైర్మెన్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ ఎజాస్ , అధికార రాయిస్ , కొట్టం గంగాధర్ , తదితరులు నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు త్యాగాల ఫలితమే తెలంగాణ

## తెలంగాణ లో మిశ్రమ సంస్కృతి..

**-కోదండ రెడ్డి చైర్మన్ వ్యవసాయ& రైతు సంక్షేమ కమిషన్..**



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ అడిషనల్ ఎస్పీ మహేందర్ మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ లతో కలిసి ముఖ్య అతిథిగా వ్యవసాయ రైతు సంక్షేమ చైర్మన్ కోదండ రెడ్డి పాల్గొని ముందుగా అమరవీరుల స్థూపం వద్ద అంజలి ఘటించారు.అనంతరం తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన చైర్మన్ కోదండ రెడ్డి పుర ప్రముఖులకు అధికార అనధికారులకు కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు.

త్యాగాల ఫలితమే తెలంగాణ అని తెలంగాణ అంటేనే మిశ్రమ సంస్కృతి ఉన్నదని ప్రజా పరిపాలన వైపు అడుగులు వేస్తూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజాపాలన ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు స్వతంత్ర సమరయోధులకు జోహార్లు తెలిపారు.స్వేచ్ఛ స్వతంత్రం ప్రజాస్వామ్యం మన సొంతం కావడానికి తెలంగాణ గడ్డమీద ఎంతోమంది త్యాగాలు చేశారు ఆ త్యాగాలు ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది పలికిందని వివరించారు.నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం పైనే దృష్టి పెట్టి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అంచెలంచెలుగా లబ్ధిదారులుకు సంక్షేమ ఫలాలు అందిస్తూ విజయవంతంగా ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి రైతులకు భరోసా కల్పించామని తెలిపారు.సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిస్తున్నామని వివరించారు.జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తూ అభివృద్ధి కోసం ఎల్లవేళలా అంకితభావంతో పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పాలనయంత్రంగానికి అభినందనలు తెలిపారు.తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై పాటల రూపంలో సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను అలరించాయి. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com